నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 14 జూన్ 2023 | 1

ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ ...



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో బడి బాటలో భాగంగా మంగళవారం విద్యార్థు లకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ సర్పంచ్ శ్రీపతి బాపు పాల్గొని మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. ప్రదానోపాధ్యాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

పది రోజులుగా త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న పస్రా గ్రామస్తుల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు మంగళవారం స్పందించారు. మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ నాగపద్మజ , ఎంపీవో సాజిదా బేగం తాగునీటి పైప్ లైన్ దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఇన్ని రోజులుగా తాగునీటి సమస్య ఎదురవుతుంటే ఎందుకు ఆలస్యం చేశారంటూ పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి పూణెం శరత్ బాబును ఆదేశించారు. బుధవారం సాయంత్రానికి త్రాగునీరు అందేలా చర్యలు చేపడతానని కార్యదర్శి శరత్ అధికారులకు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

పేదల గుడిసెలపై విధ్వంసం అమానుషం







ఎస్సీ, ఎస్టీ బీసీ, పేదల వ్యతిరేకి కలెక్టర్ మానుకోట జిల్లాకు ఆయన పనికిరాడు

రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే తొలగింపు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వార్షికోత్సవ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా మహిళా దినోత్సవాలు జరుగుతుండగా మానుకోట అధికార యంత్రాంగం మహిళల గుడిసెలపై అమానుషంగా దాడి చేసి తొలగించడం దుర్మార్గమని మానుకోట జిల్లా కలెక్టర్ పేదల వ్యతిరేకి అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ పేదలకు ఆయన వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని, ఎస్టీలు ఎస్సీలు బీసీలు అధికంగా ఉన్న మానుకోట జిల్లాకు ఆయన పనికిరాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య విమర్శించారు. మంగళవారం మహబూబాబాద్‌లో పెరుమాండ్ల జగన్నాథం భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్స వాల్లో మహిళను సన్మానిస్తు గౌరవిస్తుందని అన్నారు. మానుకోటలో మాత్రం అధికార యంత్రంగా అందుకు విరుద్ధంగా మహిళలపై దాడులు చేశారని దౌర్జన్యంగా పూరితంగా వ్యవ హరించారని అన్నారు. మహిళలు రక్షణ కోసం తలదాచుకోవ డానికి ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెలను అమానుషంగా కూల్చి వేశారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా చరిత్రలో ఎక్కడలేని విధంగా పేదల గుడిసెల పై 8శాఖల యూనిఫామ్ అధికారులు దాడి చేయడం అత్యంత దారుణన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే మంత్రి, ఎమ్మెల్యే పేదల గుడిసెలను తొలగించాలని ఆదేశించినట్టు ఆరోపించారు. మంత్రి ఎమ్మెల్యే ఆదేశాల మేరకే జిల్లా కలెక్టర్, పోలీస్, రెవెన్యూ మున్సిపల్, అటవీ, ఎక్సైజ్, ఆర్డీవో, అటవీ శాఖ సిబ్బందిని మొత్తం రప్పించి గుడిసెలను కూల్చివేతకు పూనుకున్నారని విమర్శించారు మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్ పేదల వ్యతిరేక పక్షంగా వ్యవహరిస్తున్నారని వారికి భవిష్యత్తు లేదని విమర్శించారు. జిల్లాలో ఏదైనా సమస్య వచ్చినపుడు రాజకీయ పార్టీలను వామపక్ష పార్టీలను పిలిచి చర్చించకుండా ఏకపక్షంగా ప్రజలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకొని బతుకుతున్నారని వారికి పట్టాలు ఇవ్వకుండా తొలగించడం సరికాదన్నారు. పేదలు ఆ భూమిలోకి వెళ్ళక ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు వెంచర్లు చేసి ప్లాట్లు చేసి రోడ్లు పోసి అమ్ముకున్నారని, అప్పుడు అది ప్రభుత్వ భూమి అని మంత్రి ఎమ్మెల్యే, అధికార యంత్రంగానికి తెలియదా అని ప్రశ్నించారు. మహబూబాబాద్ చుట్టూ 5వేల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిపై విచారణ జరపాలని, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న బడా భూస్వాములు వ్యాపారాలను నుండి భూమి లాక్కుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు గుడిసెలకు పట్టాలి ఇవ్వాలని తాను మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను అనేకమార్లు కలిసి విన్నవించానని గుర్తు చేశారు. అయినా వారి నుండి స్పందన లేదన్నారు. పేదలను విస్మరించి దాడులు చేయిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే ఇద్దరికి రాజకీయ భవిష్యత్తు లేదని అన్నారు. గుడిసెలు కూల్చి వేసే క్రమంలో అధికార యంత్రాంగం పేదలను దూషించిడమే కాకుండా హింసించి కేసులు పెడతామని బెదిరించారన్నారు. పోలీసు దాడులతో మంత్రి ఎమ్మెల్యే పై తీవ్ర వ్యతిరేకత పెరిగిపోయింది అన్నారు.



రేపు వాళ్ళ ప్రజలను ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సుమారు 2000మంది గుడిసెలు కూల్చివేసి 5,000 మందిని నిరాశ్రయుల్ని చేశారని అన్నా రు. వీరి తోడుగా మరో ఐదు పదివేల మంది మంత్రి, ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా మారారని అన్నారు. మానుకోట లో పేదలు గుడిసెలు కూల్చివేశ ఘటనను తమ పార్టీ ఆధ్వర్యంలో ము ఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, వారికి న్యాయం చే సేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ ఆదేశాలు పాటించడం లేదని అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేల ఆదేశాలను వరకు వ్యక్తిగతంగా కక్ష పూరి తంగా పేదల గుడిసెల కూల్చివేతకు సిద్ధమయ్యారని అన్నారు. ప్రభుత్వం ఒకపక్క పేదలకు ఇల్లు ఇస్తామని చెబుతుండగా మరోపక్క గుడిసెలు కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు 2024 వరకు పేదలకు అందరికీ ఇల్లు కట్టిస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని అన్నారు. జీవో 59 ప్రకారం మానుకోటలో ఏడెనిమిదివేల మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 650 మందికి పట్టాలు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక అసైన్మెంట్ కమిటీలను రద్దు చేసిందని, ఏ ఒక్కరికి నివాస స్థలాలు ఇవ్వడం లేదని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సువర్ణపు సోమయ్య గునిగంటి రాజన్న ఆల్వాల వీరన్న సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.

పేదల గుడిసెలు కూల్చడం అన్యాయం

సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహబూబాబాద్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం పక్కన సర్వేనెంబర్ 255/1లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే వారి గుడిసెలను కూల్చివేయడం అన్యాయమని సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండ్లు లేని నిరుపేదలు గత సంవత్సర కాలంగా ఇట్టి భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. స్థానిక అధికారులు, భారీగా పోలిసుల బాలగంతో వచ్చి గుడిసెలను కూల్చివేసి, లాఠీ ఛార్జి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. జీఓ 58 ప్రకారం దరఖాస్తు చేసుకొమ్మని చెబుతూనే మరో పక్క పేదల గుడిసెలను తొలగించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాపితంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి ప్రభాకర్‌రెడ్డి, గొడుగు వెంకట్, మంద సంపత్, వాంకుడోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళా అభివృద్ధికి పెద్ద పీఠం

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-జనగామ

ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశారని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక ఎస్ ఎమ్ ఆర్ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా సంక్షేమ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా మహిళల కోసం ఆరోగ్య లక్ష్మి పథకం బాలామతం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఒంటరి మహిళ పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. కల్యాణ లక్ష్మి కెసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు ఆరోగ్యశ్రీ, షీ టీం తదితర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు వేతనాలను పెంచి వారిని ఆదుకున్నావన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న పలు అభివృద్ధి పథకాల పైన ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచింది అన్నారు. మరోసారి సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ పి జమున, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ డిఏఓ వినోద్‌కుమార్, ఎంపీపీలు జెడ్పిటిసిలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దాస్యం వినయ్ భాస్కర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు శాశ్వతంగా గుర్తుండి పోయే పథకాలు అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా వీ-హబ్ ఏర్పాటుచేసి వాటి ద్వారా మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇప్పించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా పదిలక్షలకుపైగా ఆడబిడ్డల పెండ్లిళ్ళు చేసిన ఘనత సీఎం కేసిఆర్‌దేనని అన్నారు. కేసీఆర్ కిట్ 13,90,636 మంది లబ్దిదారులకు పంపిణీ చేశామన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు 6.84 లక్షల మందికి అందించామన్నారు. అమ్మఒడి పథకం ద్వారా 18,46,635 మందికి లబ్ది చేకూరిందని అన్నారు. సమైక్య రాష్ట్రంలో గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లదూరం నడిచిన మహిళల కష్టాలను మిషన్ భగీరథతో శాశ్వతంగా తీర్చారన్నారు. ఇవే కాకుండా అనేక సంక్షేకార్యక్రమాలు చేపట్టి అండగా నిలిచారన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు పారితోషికాల పెంపు తోపాటు మహిళా భద్రతకు చర్యలు తీసుకున్నారన్నారు. అనంతరం పలు విభాగాలలో ప్రతిభ కనబరిచిన అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిడి ఝాన్సీ రాణి జిల్లా సంక్షేమ అధికారి ఐసిడిఎస్ పిడి మధురిమ, మైనారిటీ ఈడీ శ్రీనివాస్, మెప్మా పీడీ బద్రునాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి 27 వరకు బస్సుయాత్ర

రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్‌నాయక్



నవతెలంగాణ -నర్సంపేట

నిరుపేదలందరికీ ఇండ్లు, ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాలు పోరాట వేదిక ఆధ్వర్యంలో 18నుండి 27 వరకు రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక వరంగల్ జిల్లా కమిటీ సమావేశం పట్టణంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 యేండ్లు అవుతున్నా పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమౌతుందని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇండ్లల్లో అనేక అవమా నాలు భరిస్తూ ఇక్కట్ల పాలైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గహలక్ష్మి పథకాన్ని ప్రకటించారని, ధరలు విపరీతంగా పెరిగినందున రూ.5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని అన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణం వ్యయం ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో 61 కేంద్రాల్లో, 48 వేల మంది పేదలు ఇండ్లు వేసుకొని నివాసముం టున్న వారినందరినీ అర్హులుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. జిఓ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు క్రమబద్ధీకరణ చేసి వెంటనే అమలు చేయాలన్నారు. 2020కి ముందే ఇల్లు నిర్మించుకొని ఉండాలనే నిబంధనలతో పాటు లబ్ధిదారుల పేరు మీద ఏదైనా ఒక ఆధారం ఉండాలనే తిరకాసు సరైంది కాదన్నారు. దీనివల్ల ప్రస్తుతం ఇండ్లు నిర్మించుకున్న పేదలకు ఈ జీవో ప్రకారం పట్టాలు రాకుండా పోయే అవకాశం ఉందన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేటు, రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం పూనుకొని పేదలకు ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ జీవోల్లో ఉన్న అస్పష్ట నిబంధన లను తొలగించాలన్నారు. గుడెసెలు వేసుకున్న పేదలను తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టి హింసించడం అమానుషమన్నారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాతోపాటు ఇంటి నెంబరు, కరెంటు మీటరు, వాటర్ కనెక్షన్లు, నిర్మాణంతో పాటు, గహ లక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చింతమల్ల రంగయ్య జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, వత్తి సంఘాల జిల్లా నాయకులు ముంజాల సాయిలు, కేవీపీస్ జిల్లా అధ్యక్షులు హన్మకొండ ఆనందం, మహిళా సంఘం జిల్లా నాయకురాలు వజ్జంతి విజయ,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రైతులను ముంచిన వ్యాపారి

రూ.3 కోట్ల అప్పులు చేసి పరార్..

బాధిత రైతుల ధర్నా రాస్తారోకో..

నవతెలంగాణ-చిట్యాల

రూ.3కోట్ల అప్పులు చేసి ఓ వ్యాపారి వరారైన సంఘటన చిట్యాల మండలంలోని జూకల్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు రైతులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన సురాబు శంకర్రావు కొంతకాలంగా రైతుల నుండి పత్తి, వడ్లు, మొక్కజొన్న కొనుగోలు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నాడు. మూడేండ్లుగా రైతులను నమ్మబలికి అనేక రకాలుగా రైతుల నుండి పంట కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించి నమ్మించాడు. ఇదే అదనుగా భావించి మూడు నెలల నుండి రైతుల వద్ద పంట పత్తి, వరి, మొక్కజొన్న, పంట కొనుగోలు చేశాడు. పంట డబ్బులు బాధిత రైతులకు చెల్లించకుండా ఇదిగో ఇస్తే అదిగో ఇస్తానంటూ నమ్మించి రూ.3కోట్లతో కుటుంబంతో పరారయ్యాడు. ఆలస్యంగా మోసపోయామని తెలుసుకున్న బాధిత రైతులు మంగళవారం జూకల్ గ్రామ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. రైతులకు డబ్బులు ఇవ్వకుండా గడుపుతూ సుమారు మూడు కోట్ల రూపాయల వరకు అప్పులు చేసి రాత్రికి రాత్రి పరారయ్యాడని తెలిపారు. తమ ఊరిలోని రైతులనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతుల నుండి వివిధ రకాల పంటలను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేశాడన్నారు. పరారైన సురవు శంకర్రావు పట్టుకొని డబ్బులు ఇప్పించాలని కోరారు. స్థానిక ఎస్సై శాకాహాన్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను మోసం చేసి వ్యక్తిని పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తామనడంతో రైతులు ధర్నా నుండి విరమింప చేశారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

మండలం లోని పరశురాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఉడుత రాజ్ కుమార్ ప్రమాదవశాత్తు మరణించగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చెక్కులు మంగళవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అందించారు. బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ.2,00,000 చెక్కును మృతుని భార్యకు అందించారు. భవిష్యత్ లో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, మృతుని భార్యకి ఉద్యోగ అవకాశాల్లో సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రాజయ్య సీఎంఆర్ఎఫ్ ద్వారా వచ్చిన రూ.45000 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింహారావు, నాయకులు ఉడత సాంబయ్య, దేవేందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వ పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సామల గార్డెన్స్‌లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం భవేష్ మిశ్రా మాట్లాడుతూ.... భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ముఖ్యమైన శాఖలలో జిల్లా అధికారులుగా పనిచేస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తు అద్భుతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. మహిళల సంక్షేమానికి కేసీఆర్ కిట్, బాలికల విద్య కోసం గురుకులాలు, కస్తూరి విద్యాలయాలు, షీ టీం బృందాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తదితరవి ప్రవేశపెట్టారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం, మార్కెట్ కమిటీలలో 33 శాతం, పోలీసు నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. ఇవే కాక అనేక విధాలుగా మహిళలను ఆదుకుంటున్నామని తెలిపారు. అనతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు రాణించడంలో భర్త ప్రోత్సాహం కుటుంబ సహకారం కీలకపాత్ర పోషిస్తాయని, మహిళలను ప్రోత్సహించాలని సూచించారు. మన ప్రాంతం 1200 సంవత్సరాల క్రితం రాణీ రుద్రమదేవిచే పరిపాలించబడిందని, ఆ కాలంలోనే మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పించారని గుర్తు చేశారు. భూపాలపల్లి ప్రాంతంలో వైద్య కళాశాల ప్రభుత్వం మంజూరు చేసిందని సూపర్ స్పెషాలిటీ డాక్టర్లను నియమించిందని, వైద్య కళాశాలతో పాటు 500 పడకల ఆసుపత్రి భూపాలపల్లికి వస్తుందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించే ఆరోగ్య లక్ష్మి పథకం దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందని, నీతి ఆయోగ్, యూనిసెఫ్ ప్రశంసలు అందుకుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు . గర్భిణీ స్త్రీలలో రక్త హినత తొలగించేందుకు 2 వేల విలువ చేసే న్యూట్రిషన్ కిట్లను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లాలోని 644 అంగన్వాడి కేంద్రాలకు రెండు చొప్పున కుర్చీలు, 5 కేంద్రాలకు కోడిగుడ్ల స్టోరేజ్ నిమిత్తం ఐరన్ అల్మారాలను కలెక్టర్ పంపిణీ చేశారు. మిగిలిన సెంటర్లకు విడుదలవారీగా అందజేస్తామని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మహిళా అధికారులకు, ఉద్యోగులకు శాలువా, మెమోంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రమేష్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, సిడిఓ శైలజ, అధికారులు, కౌన్సిలర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మహిళా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





వసతి గృహాలను అధికారి పరిశీలన



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని గిరిజన బాల,బాలికల వసతి గృహాలను మంగళవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి దేశి రామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న క్రమంలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వర్షాకాలంలో అనారోగ్యం పాలు కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసితి గృహాల సంరక్షకులు శారద,శైలజ పాల్గొన్నారు.

లేబర్ కార్డుదారులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో మంగళవారం కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్‌సి) ఆధ్వర్యంలో లేబర్ కార్డుదారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ సందీప్ ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మి జో ,కార్యదర్శి శంకర్, ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న లేబర్ కార్మికులకు రక్త పరీక్షలు,చెవి,కంటి శ్వాస కోశ సంబంధిత పరీక్షలు సుమారు 50 రకాల పరీక్షలు చేశారు. గామంలో సుమారు 100మంది లేబర్ కార్డ్ దారులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కో ఆర్డినేటర్ రమేష్ , కామన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు విజయవంతం చేయాలి : ఎన్‌ఎస్‌యూఐ

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని, రాష్ట్రంలో, దేశంలో త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యక్షతన ఎన్ ఎస్ యు ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. బల్మూరి వెంకట్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనను తరిమికొట్టడానికి విద్యార్థులు పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్లైన్ కాంపిటీషన్ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు మట్టేవాడ సురేష్, అనూప్, వీరస్వామి, రంజిత్, పవన్, కార్తీక్, అఖిల్, నవీన్, తిలక్, వెన్నెల, శ్రీలత లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉన్నారు.



ఏఎమ్మార్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలకు ప్రయాణ సౌకర్యార్థం గత ఐదు సంవత్సరాల నుండి ఉచిత బస్సు సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.అయితే ఈ సంవత్సరం కళాశాల పున: ప్రారంభమైనందున ఏఎమ్మార్ సంస్థ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత బస్సు సేవలు మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు మంగళవారం పున:ప్రారంభించారు. ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఏఎమ్మార్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.దేవరాజం, పెద్దతుండ్ల సర్పంచ్ ఇనుగంటి నాగేశ్వరరావు, చిన్న తూండ్ల సర్పంచ్ పులిగంటి మమత-నర్సయ్య, మల్లారం సర్పంచ్ గోనె పద్మ -శ్రీనివాసరావు, తాడిచెర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,ఏఎమ్మార్ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థినులు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



ఇసుక,మొరం దందాను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం : కాంగ్రెస్

నవతెలంగాణ-చిట్యాల

ఇసుక మొరం దందాను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు మధు వంశీ కృష్ణ మాట్లాడుతూ ఇసుక,మొరం దందాను అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలం అయ్యారని తెలిపారు. విచ్చలవిడిగా ఎలాంటి హద్దు అదుపు లేకుండా రాత్రి వేళల్లో మండల లోని చిట్యాల,నవాబుపేట, గిద్దె ముత్తారం, కాల్వపల్లి తదితర గ్రామాలలో మండలానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఇసుక దందాని జోరుగా సాగిస్తున్న పట్టించుకోవడంలేదని ఆరోపించారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ పోలీస్ ప్రభుత్వ అధికారులు మత్తు నిద్రలో ఉన్నారని ఆరోపించారు అధికారుల అలసత్వంతో ఇసుక,మొరం దందా జోరుగా సాగుతుందని తెలిపారు. ప్రభుత్వ శాఖ అధికారులు అక్రమ ఇసుక మొరం దందా కొనసాగిస్తున్న వారికి సంపూర్ణంగా ప్రోత్సహిస్తూ ప్రభుత్వానికి వచ్చే అధాయాని గండి కొడుతున్నారని ఆరోపించారు. నియంత్రించాల్సిన అధికారులు ఉన్నప్పటికీ కోకపోవడంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఉన్నతాధికారులకి సాక్షాలతో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక మీటరు లోతు ఇసుక తీయాల్సి ఉంటే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూడు మీటర్ల తోతు ఇసుక తీసి భూ గర్భ జలాలకు నష్టం కల్గిస్తున్నారన్నారు. అనుమతికి మించి ఇరవై నాలుగు గంటలు ఓవర్ లోడ్ తో చిట్యాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నా ఏ ఒక్క లారీలపై కేసు నమోదు చేసిన సంఘటనలు లేవని విమర్శించారు. పరిమితికి మించి ఓవర్ లోడ్ తో లారీలు వెళ్తుంటే గత మూడు నెలల క్రితమే వేసిన రోడ్లు పూర్తిగా గుంతలుగా మారాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇసుక దందా ను అరికట్టక పోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. చిట్యాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పోలీస్,రెవెన్యూ అధికారులను ఉండేలా చర్యలు చేపట్టి ఇసుక దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ధబ్బెట అనిల్,చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ బుర్ర లక్ష్మణ్ గౌడ్, చిట్యాల మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ పాషా, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు వాలబోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా బొమ్మ పూర్ గ్రామానికి చెందిన రంజిత్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన గురుతరమైన బాధ్యతను తన శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానని తెలిపారు. (ఎన్ ఎస్ యు ఐ)పటిష్టత కోసం పని చేస్తానని తెలిపారు,తన నియామకానికి సహకరించిన, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు దుద్దిల శీను బాబు గారికి ప్రత్యేకంగామండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బలుమూరి వెంకట్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

గుడిసెలను తొలగించిన అధికారులను సస్పెండ్ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మహబూబాబాద్ కేంద్రంలో పేదలు వేసుకున్న గుడిసెల్ని తొలగించడం అన్యాయమని గుడిసెలను తొలగించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ సిపిఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనుక సర్వే నెంబరు 255/1 లో పది ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆరు నెలలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ కలెక్టర్ , రెవెన్యూ, ఫారెస్ట్, పోలీసు అధికారులు ముకుమ్మడిగా జెసిపిలను పెట్టి గుడిసెల్ని తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పటికే మహబూబాబాద్‌లో అధికారులు నాలుగు సార్లు గుడిసెల్ని తొలగించారని, అయినా పేద ప్రజలు వీరోచితంగా తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయటం అభినందనీయమని కొనియాడారు. జెసిపిలు పెట్టి గుడిసెల్ని తొలగించి, గుడిసెలలో ఉన్న సామాన్లను చెల్లాచెదురం చేసి మహిళలు అని చూడకుండా తోపులాట చేసి భయానకమైన వాతావరణాన్ని సష్టించడం సరికాదన్నారు. పేదలపై పెట్టిన అక్రమ కేసులు అన్నిటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో నివాసముంటున్న పేద ప్రజలందరికీ 125 గజాల స్థలం ఇచ్చి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి ఐదున్నర లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. మోడీ సర్కారు చేసిన వాగ్దానం ఇంటి స్థలం ఉన్న వారికి 10 లక్షలు ఇస్తామని మాటిచ్చారని. అట్టి డబ్బులు ఇప్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 .50 లక్షలు పేద ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో ప్రతి మనిషికి కూడు, గూడు, గుడ్డ ఉండాలని రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు పొందుపరిచారని గుర్తు చేశారు. వీటిని ప్రభుత్వం అమలుపర్చకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. మహబూబాబాద్ పేదల గుడిసెలు అదే స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని అన్నారు. లేదంటే వారికి అండగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరినీ సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎండి రఫీ ,ఏ శ్రీధర్ ,రమేష్ శేఖర్, చిన్న రాజాకు తదితరులు పాల్గొన్నారు..



ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

నవతెలంగాణ - కాటారం

ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని గత రెండు మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తోందన్నారు. దీంతో ప్రభుత్వ స్కూల్లో విద్య అందని ద్రాక్షల అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు టీజీటీ పీజీటీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని అర్హులైన అభ్యర్థుల దగ్గర లక్షల సంఖ్యలో ఆన్లైన్లో ఫీజులతో కోట్ల రూపాయలు సమకూర్చుకొని పరీక్ష తేదీ ప్రకటించకుండా కాలయాపన చేస్తూ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నేడు మధ్య పేద తరగతి విద్యార్థులకు ప్రభుత్వ స్కూళ్లలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా తాగునీటి, టాయిలెట్ బాత్రూమ్స్ శిథిలావస్థలో ఉన్న భవనాలలో విద్యను కొనసాగించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వర్షాలు పడితే భవనాలు ఎప్పుడు కూలిపోతాయని భయాందోళనలో ఉంటూ విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యలో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఉన్న ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించకుండా వారు అనుకూలమైన సమయాలలో స్కూలుకు వచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా మండల విద్యాధికారులు ప్రభుత్వ స్కూళ్లను తనిఖీలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే సుమారు పదివేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిసి కూడా భర్తీ చేయకుండా అటు నిరుద్యోగ అర్హులైన అభ్యర్థులతో ఇటు విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. దేవాలయాలు మందిరాలు భవనాలు ఎలక్షన్లు మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులకు విద్య అందించడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇదే ఆధారం చేసుకుని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేయడం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల రాత పరీక్షల తేదీన ఖరారు చేసి తక్షణమే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డి హకీమ్, జిల్లా గర్ల్స్ కోకన్వీనర్ గడ్డం కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు కళ్యాణి, వెంకటరమణ ,అప్సర్ ,దేవరాజు సామాన్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన తాడవెని ఉషారాణి అనారోగ్యంతో ఇటీవల ప్రయివేటు ఆసుపత్రిలో చేసి ఖర్చులపాలయింది. ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహయనిదికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.48 వేల చెక్కును పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంగళవారం రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాస రావు లబ్దిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్హర్‌రావు రైతు బంధు సమితి అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యుడు అవిర్నేని ప్రకాష్ రావు,నాయకులు పురుషోత్తమ రావు, మధు, రవి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా

నవతెలంగాణ-చిట్యాల

కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీవో రామయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కాకపోవడంతో మండల సభను వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో సర్వసభ్య సమావేశం నిర్వహించే తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు.

గ్రామాల్లోడ్రైడే కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో మంగళవారం డ్రై డే పాటించారు. ఇండ్లలో ఉన్న డ్రమ్ములో కుండలలో గొలాలలో ఉన్న నీటిని పారబొయించి పరసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత గురించి వారికి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసూక్ అలీ, హెల్త్ అసెంటు సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు



గోపా ములుగు జిల్లా కన్వీనర్‌గా కందాల రామయ్యగౌడ్

నవతెలంగాణ - ములుగు

గోపా ములుగు జిల్లా కన్వీనర్ గా కందాల రామయ్య గౌడ్ ను నియమించి, నియమక పత్రాన్ని గోపా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్ అందించారు.హంటర్ రోడ్ గల గౌడ హాస్టల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా గోపా అధ్యక్షులు డాక్టర్ చిర్రా రాజు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లాల్లో గత రెండు సంవత్సరాల నుండి గోపా సంస్థగత నిర్మాణం కోసం కషి చేస్తున్న ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య గౌడ్ ను గోపా ములుగు జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా ఉమ్మడి జిల్లా నేత తడుక సుమన్ గౌడ్,గోపా ఉమ్మడి జిల్లా అడ్వైసర్ కందాల శంకర్ గౌడ్,రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆగస్టులో సింగరేణి ఎన్నికలు

ఆర్ఎల్‌సి సమావేశంలో వెల్లడి

టీఎస్ యుఎస్ నాయకులు గట్టయ్య

నవతెలంగాణ- కోల్ బెల్ట్

సింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలు ఆగస్టులో నిర్వహించనున్నట్లు ఆర్ ఎల్ సి అధికారి శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్(పా) బలరాం వెల్లడించినట్లు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హైదరాబాదులో సింగరేణి కార్మిక సంఘాలతో ఆర్ ఎల్ సి ఎన్నికల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, సింగరేణి ఎన్నికలపై కార్మిక సంఘాలతో మరోమారు ఈనెల 24న చర్చలు జరిపి ఆగస్టులో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని వారు తెలిపినట్లు ఆయన తెలిపారు. పది కార్మిక సంఘాల నాయకులు సింగరేణిలో రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు పెట్టాలని ఆర్ ఎల్ సి ని కోరగా,నాలుగు జాతీయ కార్మిక సంఘాలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాత్రం 4 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఉండాలని ఆర్ఎల్‌సిని కోరడం జరిగిందని తెలిపారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ధర్నా

సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ బలరాం హామీ

సిఐటియు నాయకులు మధు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణి లో ఎన్నికల నిర్వహణ కోసం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయం హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన ఎన్నికల సమావేశం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని , 2022 సెప్టెంబర్ 26 చేసిన ఒప్పందాన్ని అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికుల కు ఓటు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం కార్మికుల నుండి డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కె. శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్(పా) ఎన్ బలరాం వినతి పత్రం తీసుకొని సమస్యలపై చర్చించారు. ఒప్పందంలోని అన్ని అంశాలను అమలు చేస్తామని, ఈఎస్ఐ అమలు కోసం ఇప్పటికే ఇ ఎస్ ఐ డైరెక్టర్ కు లెటర్ రాశామని త్వరలో ఇఎస్ఐ టీం విజిట్ చేస్తుందని తెలిపారు. నర్సరీ కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లిస్తామని, బోనస్ కూడా ఫైనల్ చేస్తామని సింగరేణి డైరెక్టర్ పా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(ఎస్సిఈయు) ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు , సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్సికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య, ఎ ఓదేలు, వి కుమారి, సిహెచ్. అరవింద్, నాయకులు బానయ్య, సుధాకర్, సారయ్య, లక్ష్మి , శంకర్ స్వామి, సంపత్ రెడ్డి, ప్రభాకర్ , మహేందర్ సమ్మయ్య, శ్రీనివాస్, సంపత్, కళ, విజయలక్ష్మి, స్వరూప, సుగుణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కలలను నెరవేర్చుకోండి : ఎస్ఐ

నవతెలంగాణ-వెంకటాపూర్

కలలు కనండి.. బాగా చదివి కన్న కలలను సాకారం చేసుకోండి అని అబ్దుల్ కలాం చెప్పిన మాటలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై తాజుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలలో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల డాక్టరేట్ సాధించిన లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన యువకుడు బీరెల్లి సురేష్ ను ఘనంగా సత్కరించారు. కలాం ఫౌండేషన్ ఫౌండర్ సర్వర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన సురేష్ అనుకున్న లక్ష్యాలను సాధించిన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. కంటి వైద్య నిపుణుడిగా విశేష సేవలందించి గుడ్ సమా రిటన్ థియోలాజికల్ ఫౌండేషన్ నుంచి డాక్టరేట్ అందుకోవడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం అన్నారు. కలాం ఫౌండేషన్ ను స్థాపించి సేవా కార్యక్రమాల్లో ముందుంటూ కలాం కలలు కన్న లక్ష్యాలను సాధించేందుకు ములుగు జిల్లా వ్యాప్తంగా నిరంతరం శ్రమిస్తున్న సర్వర్ అహ్మద్ నేతత్వంలోని ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సురేష్ తల్లి బీరెల్లి లక్ష్మిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. సమావేశంలో సర్పంచ్ గట్టు కుమారస్వామి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందేవ్, కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, సాత్విక చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బీరెల్లి రమేష్, ఉపాధ్యాయులు జనగాం భాను ప్రకాష్, గాయత్రి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో మునిగి యువకుడు గల్లంతు

నవతెలంగాణ-మంగపేట :



మండలంలోని కమలాపురం బిల్ట్ ఇంటెక్వెల్ వద్ద గోదావరిలో మునిగి ఈశ్వర్ (14) యువకుడు గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూపతిరావుపేటకు చెందిన ఈశ్వర్ తల్లి తండ్రులతో కలిసి మండలంలోని కమలాపురంలోని బంధువుల ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం బిల్ట్ ఇంటెక్వెల్ వద్ద గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి ఈత కొడుతుండగా మడుగులోకి జారిపోయి గల్లంతైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు గజ ఈతగాళ్లతో యువకుని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పార్టీ బలోపే దానికి కషి చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అటికాపురం మహేష్ నేతత్వంలో వివిధ పార్టీల నుండి యువకులు అధిక సంఖ్యలో వైఎస్ఆంటీపీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ యువకులకు తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో విఫలమైందని అన్నారు. నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల వారి పనితీరు పై విసుకు చెందిన యువకులు వైఎస్ షర్మిల నాయక త్వాన్ని బలపరచడానికి పార్టీలో చేరినట్లు తెలిపారు. యువకులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో యువకుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంద జీవర్ధన్, దొండపటి మధుకర్ రెడ్డి, నరేష్, రమేష్ ,రాంచరణ్, నవీన్, హర్షిత్, తబరేజ్, సాయి, ప్రసాద్, శ్రీకాంత్, రాజ్ కుమార్, రేవంత్, శ్రీహరి, రాకేష్, ప్రవీణ్, సాయిచంద్,తదితరులు పాల్గొన్నారు.



మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

ఐటి మాస్టర్ కంప్యూటర్స్ నిర్వాహకులు వేముల శంకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నేడు జిల్లా కేంద్రంలో జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఐటి మాస్టర్ కంప్యూటర్స్ నిర్వాహకులు వేముల శంకర్ కోరారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తొమ్మిదేండ్లుగా అందరి సహకారంతో నిర్వహిస్తూ వస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొని 5800 యునిట్లకు పైగా రక్తాన్ని అందించి ఎంతో మంది పేద ప్రజలకు, పిల్లలకు ప్రమాదాల బారినపడిన వారికీ ప్రాణదానం చేసి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం కూడా నిర్వహించే రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఆపదలో ఉన్న మరొక సాటి మనిషికి రక్తాన్ని అందించి వారికీ జీవితాన్ని ఇవ్వాలని కోరారు. దానం చేసే రక్తం ఎంజీఎం హాస్పిటల్‌లో, భూపాలపల్లి 1000 పడ కల ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, తలసీమియాతో బాధపడుతున్న చిన్నారులకు, గర్భిణీలకు ఉపయోగ పడుతుంద న్నారు. నేడు భూపాలపల్లిలోని ఐటి మాస్టర్ కంప్యూటర్ సెంటర్‌లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిర కొన సాగు తుందఅన్నారు. 9542736524, 9542836524, 95429 36524నెంబర్లలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఎన్ఎస్‌యుఐని రాష్ట్రస్థాయిలో బలోపేతం చేస్తాం : బల్మూరి వెంకట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఆరునెలల్లో సరైన గుణపాఠం చెబుతామని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ అన్నారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా సమీక్షా సమావేశం డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు మీడియా సమావేశంలో బాల్మూరి వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీపీఎల్ యువతికి ఎలక్ట్రిక్ వాహనం, విద్యార్థులకు రూ.1లక్ష ఫీజ్ రీయిం బర్స్‌మెంట్ అమలు చేస్తామని చెప్పారు. ఆర్టీసీ, పోలీస్ ఉద్యోగుల పిల్లల కోసం హైదరాబాద్, వరంగల్‌లో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సిని పునరుద్ధరిస్తామన్నారు.

నేటి రామాలయ శంకుస్థాపనకు ఎమ్మెల్యే ఆరూరికి ఆహ్వానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో బుధవారం తలపెట్టిన శ్రీ సీతారామచంద్రస్వామి భవ్యఆలయ శంకుస్థాపన మహోత్సవ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే ఆరూరిరమేష్‌ను ట్రస్ట్ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్‌టీసీ కాలనీ ట్రస్టు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం 7.23 గంటలకు ప్రారంభమయ్యే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు, దాతలు రామమందిర నిర్మాణ భూమిపూజా కార్యక్రమంలో విరాళాలు అందజేయనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.

వాల్టాచట్టాన్ని పాతరేస్తున్న అక్రమార్కులు - చోద్యం చూస్తున్న అధికారులు

జోరుగా సాగుతున్న మట్టి తరలింపు దందా
రెవెన్యూ, మైనింగ్ అధికారుల మౌనం
వెనుక మర్మమేంటని మండలంలో చర్చ





నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలో మట్టిమొరం మాఫియా ఆగడాలు అంతా ఇంత కాదు ఇక్కడ మట్టి రమణకు అనుమతులు ఉండవు, రోడ్డు పర్మిట్ లేని ట్రాక్టర్లు సైతం ఇక్కడ మట్టి రవాణా చేస్తాయి ఒక్క టాక్టరుకు సరైన ఫిట్నెస్ ఉండవు కాగితాలు అసలే ఉండవు ప్రభుత్వం విధించిన నిబంధనలు వారికి అసలే వర్తించవు సామాన్యుడు ఏదైనా అనుమతుల కోసం ఆయా కార్యాలయాలు చుట్టూ వెళితే రోజులు తరబడి తిప్పుకున్న సందర్భాలు ఉన్నాయి, కానీ మట్టి మాఫియా ఇంతచేస్తున్న ఇవేమీ రెవెన్యూ, మైనింగ్ అధికారులకు కనబడవు అనుకుంటే పొరపాటే ఇక్కడంతా వారి కనుసన్నుల్లోనే అక్రమ మట్టి రవాణా యధేచ్ఛగా కొనసాగుతుందని ప్రజలు బహటంగానే చర్చించుకుంటున్నారు. అంతేగాక ఇక్కడ కొందరు చోటామోటా లీడర్లకు సంబంధించిన కొన్ని టాక్టర్లు, వారి అనుచర వర్గానికి చెందిన మరికొన్ని ట్రాక్టర్లు మాత్రమే రాత్రిపగలు తేడా లేకుండా జేసీబీ లతో నిత్యం వందలాది ట్రిప్పులను మట్టిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న వాల్టా చట్టం పలుకుబడి ఉన్న వారికి చుట్టంగా మారుతున్నాయి. వారి పలుకుబడితో చెరువులు, కుంటలు, గుట్టలను కూల్చివేసి చేపట్టిన మట్టి తవ్వకాలతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికార బలంతో అధికారులను కట్టిపడేసి ఇష్టానుసారంగా మట్టిని కొల్లగొడుతున్నారు. గోతులు తవ్వి వేలాది ట్రాక్టర్ల మట్టిని తరలిస్తూ అక్రమ దందాకు తెరలేపుతున్నారు ఫలితంగా నీటి వనరులైన చెరువులు, కుంటలు రైతులకు పనికి రాకుండా పోతున్నాయి, ప్రైవేటు ప్రభుత్వ భూములలో లక్షలాది రూపాయలు విలువైన ప్రకృతి సంపదతో చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రేక్షక పాత్ర వహిస్తూ మట్టి మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని ప్రకృతి సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-సుబేదారి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డీసీసీబి బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవం మంగళవారం కలెక్టరేట్ ఐడిఓసీ లో ఘనంగా జరిగింది.ప్రజా ప్రతినిధులు, అధికారులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ప్రసంగిస్తూ కళ్యాణ్ లక్ష్మి,షాది ముబారక్, ఆసరాపెన్షన్లు ఇస్తూ పెద్దన్నగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ తక్కువ ఉండేది అని ఇప్పుడు వారికీ 50శాతం పెరిగిందన్నారు. స్త్రీలు అన్నిరంగాల్లో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. 9 ఏళ్ల పాలనలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలవడం గర్వకారణం అన్నారు. మహిళలకు అన్నిరకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తుచేశారు. మహిళలకు గొప్పగా తమ రంగాల్లో రానిస్తున్నారు అని పేర్కొన్నారు.డీసీసీబీ గతంలో నష్టాల్లో ఉండేదని ఇప్పుడు రూ.1700 కోట్ల రూపాయలు ట ర్నోవర్ తో లాభాల్లో ఉంది అని అన్నారు. 110 కోట్లు మహిళా సంఘాలకు అందించడం గొప్ప విషయం అని అన్నారు. డీసీసీబీలో డిపాజిట్లను ప్రోత్సహించలని అన్నారు. ప్రతీ పథకంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న కెసిఆర్‌కు అండగా నిలవాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ మార్నేనిరవీందర్‌రావు సాధించిన ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రవీణ్యా, నగర మేయర్ గుండు సుధారాణి, డీఆర్డీవో పీడీ శ్రీనివాస్‌కుమార్ మహిళలకు అభినందనలు తెలిపారు.

పేదల గుడిసెలపై పోలీసుల ధమనకాండ అమానుషం : సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పేదల గుడిసెలపై పోలీసుల దమనకాండ అమానుషమని సీపీఐ (ఎం) వరంగల్‌జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో రంగయ్య మహబూబాబాద్‌లో గుడిసెవాసులపై పోలీసులదాడిని ఖండించారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో రెండునెలలుగా పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నవారిపై తెల్లవారుజామున 200 మంది పోలీసులు జేసీబీలతో గుడిసెలను ధ్వంసం చేయడం అమానుష చర్య అన్నారు. పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి మహిళలను చంటి పిల్లలను చూడకుండా లాఠీచార్జ్ చేసి గాయపరిచి అరెస్టు చేయడం దుర్మార్గమైన్నారు. నిలువ నీడలేక అనేక ఏళ్లుగా కిరాయి ఇళ్లల్లో నివసిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ కిరాయి ఇండ్లు లో ఉంటున్నటువంటి పేదలు మహబూబాబాద్ పట్టణంలో 255 సర్వే నెంబర్లు సుమారు 70 ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలు జానెడు జాగకోసం రెండు నెలలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. ఈ పేదలు వేసుకున్న భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంత మంది వ్యాపారం చేస్తుంటే అడ్డుకొని అధికారులు వారి మీద కేసులు పెట్టన అధికారులు పేదలు గుడిసెలు వేసుకుంటేనే లాఠీచార్జీ అరెస్టుచేయడంఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

మహబూబాబాద్ రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తొత్తులుగా మారి భూకబ్జాదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ఇంటి స్థలాలు లేని పేదలకు ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి పేదల గుడిసెలువేసుకున్న వారిపై దాడులు చేయడం శోచనీయ మన్నారు.

ఇప్పటికైనా మహబూబాబాద్ రెవెన్యూ అధికారులు పేదల పక్షమా భూకబ్జాదార్ల పక్షమా తేల్చుకోవాలని పట్టణంలోసర్వే నెంబర్ 255 పేదలు వేసుకున్నటువంటి గుడిసెలకు పట్టాలివ్వాలని, అరెస్టు చేసిన పేదలను ప్రజాసంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి కేటీఆర్‌ను ఘనంగా స్వాగతిద్దాం : ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 17న అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతున్న మంత్రి కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలుకుదామని ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. నగరంలోని 38వ డివిజన్లో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి కేటీఆర్ స్వాగత ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసిన ఆయన అదే రోజు జరగనున్న భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలను, కార్యకర్తలను హాజరుపరిచేవిధంగా ఇంచార్జ్ బాద్యులు ముఖ్య నాయకులు సంసిద్ధంగా ఉండి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనివిని ఎరగని రీతిలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు 17న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒక్కో డివిజన్ నుండి 3వేల మందికి తగ్గకుండా సభకు తరలించాలని ఎమ్మెల్యేసూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భైరబోయిన ఉమా దామోదర్, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి కట్టమల్లు, మల్లేశం,శ్యామ్,కార్తీక్ భరత్ నరసయ్య, శ్రీను ప్రతాప్, రుక్మయ్య తదితరులు హాజరయ్యారు.

ఈనెల14 నుంచి పాలిటెక్నిక్ ప్రవేశాలు షురూ

ప్రిన్సిపాల్ డాక్టర్ డైరీ ప్రభాకర్

నవతెలంగాణ-వరంగల్

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కొరకు ఈనెల14 నుండి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ వరంగల్‌లో పాలిసెట్-2023 క్వాలిఫైఅయిన విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డైరీ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాలిటెక్నిక్ విద్యా చదవడంవల్ల విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉజ్వల బాట వేయవచ్చని తెలిపారు. మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసిన వారికి అనేక ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు ఉంటాయని చెప్పారు. డిప్లమా పూర్తి అయిన విద్యార్థులు బీటెక్ చేయదలుచుకుంటేవారు ఈసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా మంచి ర్యాంకును సాధించి ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందవచ్చన్నారు. అతితక్కువ ఖర్చుతో మీరు ఈవిజ్ఞాన ఉన్నతవిద్యనుపూర్తి చేయవచ్చన్నారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యము మెరుగుపరచుకొని ప్రముఖ కంపెనీలు నిర్వహించే ప్రాంగణ నియమకాల ద్వారా ఉద్యోగ అవకాశంలో పొందవచ్చున్నారు. ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ వరంగల్ నందు ఐదు రకాల డిప్లమా ప్రోగ్రాంలో అడ్మిషన్ చేపడుతున్నారని తెలిపారు. డీసీఈ, డీఈ, ఈఈ, నందు 60 సీట్లు చొప్పున డీఈసీఈ, డీసీఎస్ఈ నందు 120 సీట్లు చొప్పున డీఎంఈలో 180 సీట్లు చొప్పున మొత్తం 540 సీట్లు ఈ కళాశాలలో కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయబడునని తెలిపారు.

తెలంగాణలో ఉన్న అత్యుత్తమ పాలిటెక్నిక్‌లలో ఈ కళాశాల ఒకటని, ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది సివిల్ సర్వీసెస్, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థిరపడ్డారన్నారు. ఈ కళాశాలలో నాణ్యమైన విద్యనందించడానికి కావలసిన తరగతి గదిలో ప్రయోగశాల, వర్చువల్ క్లాస్‌రూమ్, విశాలమైన గ్రంథాలయం, ఉత్తమ అధ్యాపకులు వంటి ఎన్నో సదుపాయాలు కలవు. కాబట్టి ఆసక్తి గల తల్లిదండ్రులు, విద్యార్థులు తమ స్వయంగా కళాశాలకు విచ్చేసి ఇక్కడ ఉన్న కోర్సుల వివరాలు, ఇతర విషయాలను తెలుసుకోవడానికి ఈ నెల 16వ తేదీ 12గంటలకు నిర్వహించే అవగాహన సదస్సు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాలిసెట్- 2023లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం, అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు హన్మకొండ జిల్లాలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ వరంగల్‌నందు పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోని వివిధ కోర్సులు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2023-24 వార్షిక విద్యాసంవత్సరం సోమవారం నుండి ప్రారంభమైందని విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. అదేవిధంగా ఈనెల 20 నుండి సెకండ్ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయని ఈ ప్రాక్టికల్ పరీక్షలు రోజుకు మూడు షెడ్యూల్లో నిర్వహించబడతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

సర్వే నెంబర్ 204లోని ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలి

మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

సర్వే నెంబర్ 204లోని ప్రభుత్వ స్థలాన్ని రక్షించి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎరుకల సామాజిక తరగతికి చెందిన పేదలకు పట్టాలివ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఏసీపీ కార్యాలయం వెనుక భాగంలోని సర్వేనెంబర్ 204లోని ప్రభుత్వ స్థలాన్ని బీజేపీ నాయకులతో కలిసి రేవూరి సందర్శించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్‌కి చెందిన నాయకులు ప్రభుత్వ స్థలాన్ని అర్ధరాత్రి ఆక్రమించుకొనేందుకు ఇక్కడ నివసిస్తున్న పేదలను ఖాళీ చేయించేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఇట్టి స్థలంలో అధికారులు పాతిన హద్దురాళ్లను తొలగించి మట్టిని పోసి చదును చేసి లాక్కునే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. పట్టణంలో అధికార పార్టీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాలను ఎక్కడికక్కడా కబ్జా చేస్తున్నా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటాని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ స్థలాన్ని రక్షించడంలో ఎమ్మెల్యే, రెవిన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు.లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నర్సింగరావు, బాల్నే జగన్, రేసు శ్రీనివాస్, కొంపెల్లిరాజేందర్, కల్వచర్లర రామాంజనేయులు, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి, పంజాల రాము, గుంటి వీరప్రకాష్, శీలం సత్యనారాయణ, కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, గూడూరు సందీప్, జూలూరి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే అందించాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలరాజు



నవతెలంగాణ-వరంగల్

నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే అందించాలి ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలరాజు అన్నారు. ఏఐకేఎంఎస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే 70 శాతం సబ్సిడీ కింద అందించాలని, కల్తీ క్రిమిసంహారక మందులను అరికట్టాలని, ఈ సీజన్ నుండే పంటల బీమాపథకం అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పంటల దిగుబడిలో విత్తనాలదే ప్రధానపాత్ర అని జిల్లాలో రోజురోజుకు కల్తీవిత్తనాల వ్యాపారం పెరిగిందని ఈ దందాను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలుపండే స మయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని, మార్కెట్లో ప్రైవేట్ కంపెనీలు తయారుచేసిన ఎరువులు అధికంగా ఉండడం ప్రభుత్వం నుండి రైతులకు ఎరువులు అందకపోవడంతో అధిక ధరకు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఉంది సకాలంలో రైతులకు ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

రైతులకు 100 శాతం బ్యాంకుల నుండి రుణాలు అందివాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన రూ.1లక్ష రుణమాఫీ వడ్డీతో సహా ప్రభుత్వమే ఏకకాలంలో బ్యాంకులకు చెల్లించాలని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమాపథకం అమలు చేయడం లేదు ఈ సంవత్స రం జిల్లాలో కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు త మ పంటలను నష్టపోయారు ఈ సంవత్సరం నుండి పంటలను యూనిట్‌గా తీసుకొని సమగ్ర పంటల బీమా పథకమును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాలవర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున నష్టపరి హారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని వారు కోరారు. ఈ ఖరీఫ్‌సీజన్ నుండే ఆహార వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఏఓకి వినతిపత్రం ఇచ్చిన వారిలో న్యూ డెమోక్రసీ వరంగల్ నగర కార్యదర్శి ఆరెల్లి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, ఇనుముల కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు జన్నారపు రాజేందర్ తదితరులు ఉన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని నిరసన



నవతెలంగాణ-మట్టెవాడ

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నగరంలోని గవిచర్ల క్రాస్ జంక్షన్ లో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ బ్రిజ్ భూషణ్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ అధికారపార్టీ ఎంపీ కావడంవలనే అరెస్టు చేయడం లేదని అన్నారు. సామాన్యు లపై దండయాత్ర చేసే మోడీ ప్రభుత్వం అధికార పార్టీ నాయకులను మాత్రం అరెస్టు కాకుండా చూస్తుందని ఆయన విమర్శించారు. ఒలంపిక్ క్రీడలలో బంగారు పతకాలు సాధించిన రెజ్లర్లపై అక్రమ కేసులు బనాయించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన విమర్శించారు. దేశ రాజధానిలో పోలీసులతో బూటు కాళ్లతో మహిళా రెజ్లర్లను తొక్కించిందని ఆయన విమర్శించారు.

ఈనెల 15లోపు బ్రిజిభూషణ్ పై ఉన్న కేసులను కోర్టులో చార్జ్ షీట్ వేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది కానీ ఇంతవరకు ఏమి చర్యలు తీసుకుందో తెలుపలేదన్నారు. ఈనెల 15తర్వాత రెజ్లర్లు చేసే ఆందోళనలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బండి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు విష్ణు, గంద్రాతి హరిబాబు, జన్నారపు రాజేందర్, అశోక్ చంద్రయ్య, తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

అడుగు ముందుకుపడని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పనులు

గడువు ముగిసినా గుంతలకే పరిమితం ...
చేతులెత్తేసిన గుత్తేదారు... పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు ముందుకు సాగక ఆగిపోయాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అవరణంలో అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని అన్ని హంగులతో నిర్మించాలని కౌన్సిల్ తీర్మానం చేసిన విషయం విధితమే. 2021 నవంబర్‌లో సుమారు రూ.20కోట్ల అంచనా వ్యయంతో టెండరు పిలవగా ఓగుత్తేదారుపనులను దక్కించుకున్నాడు. ఏడాదిన్నరలో పనులు పూర్తిచేయాలని ఒప్పందం ఉన్నప్పటికి, గడువు ముగుస్తున్నా అడుగు ముందుకు పడడం లేదు. సుమారు ఏడాదిన్నర అయినా ఇప్పటి వరకు ఆ దిశగా పనులు సాగడం లేదు. ఇటీవల పునాది నిర్మించడానికి రెండు నెలల క్రితం గుంతలు తీసి వదిలి పెట్టడంతో అందులో ఇటీవల కురిసిన వర్షానికి నీరు చేరి చిన్న కుంటను తలపిస్తుంది. ఇప్పుడే ఇలా ఉంటే వర్ష కాలంలో భారీగా వర్షం నీరు చేరి దోమలు, ఈగలు చేరే అవకాశం ఉందని పలువురు అనుకుంటున్నారు. ఎండాకాలంలో స్లాబ్స్ వేస్తే వర్షాకాలంలో గోడల నిర్మాణపనులు జరుగుతాయి. కనీసం ఆదిశగా పనులు సాగకపోతే వర్షాకాలంలో వర్షాలు కురవడంతో పనులు చేయడానికి ఆటంకం కలిగే అవకాశం ఉంటుందని తద్వారా ఇప్పటి లోగా అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు అవుతాయో, లేదోననే సంశయం నెలకొని ఉంది. ఇది ఇలా ఉంటే వరంగల్, మునిసిపాలిటీ ఏర్పడిన తర్వాత 1952 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఉన్నప్పుడు భవనం ప్రారంభించారు. ఇప్పటికీ సుమారుగా 70ఏళ్లు దాటినది. భవనం మొత్తం పాత పడడం వల్ల స్లాబ్ నుండి వర్షం నీరు కురవడంతో కొన్ని గదుల్లోకి వర్షం నీరు కురువడం వల్ల విలువైన దస్త్రాలు తడుస్తున్న సందర్భాలు లేక పోలేదు.

కాలక్రమేనా భవనంపై కప్పు ఊడిపోవడం, గోడలు ఎప్పుడు కింద పడుతాయో అనే అనుమానాలు లేకపోలేదు. అందులో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది భయంతో బిక్కుబిక్కుమంటు గడుపుతున్నామని గుసగుస లాడుకుంటున్నారు. వందల మంది పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తూపోతూ ఉంటారు. ఇలా ఉంటే నూతన అడ్మినిస్ట్రేషన్ భవనం త్వరగా పనులు పూర్తి చేస్తారనుకుంటే గడువు పూర్తయిన తరువాత కూడా పనులు సాఫీగా సాగడం లేదని, పనులు శరవేగంగా సాగక పోవడానికి కారణం ఏమై ఉంటదో అర్థం కావడం లేదని, అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు చర్చించుకున్నారు.

వానాకాలంలో వర్షంవచ్చిందంటే విలువైన దస్త్రాలు తడవకుండా ఉండేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కుంటున్న సందర్భాలు లేక పోలేదు. పనులు సాగకపోతే ఇంకా ఎన్నాళ్ళు వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుందోనని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైన ప్పటికి నిర్మాణ పనులు శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు అనుకుంటున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎండీ.అబ్దుల్‌హై



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి ఎండీ.అబ్దుల్‌హై అన్నారు. మంగళవారం మండలంలోని ఆత్మకూరు, కామారం, చౌళ్లపల్లి, అక్కంపేట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామ, పట్టణవాసుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉన్న అవకాశాలను తెలిపి, చేరేవిధంగా చేయాలన్నారు. విద్యార్థుల హాజరును పెంచుటకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కరపత్రాలు, గోడప్రతుల ద్వారా ప్రచారం చేయాలన్నారు. తరగతి గదుల్లో చరవాణిలు వినియోగించకూడదని హెచ్చరించారు. నూతన విద్యార్థులకు ఇంటి వాతావరణంవలె బోధించాలని సూచించారు.

మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-దామెర

మహిళా సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ఎమ్మెల్యే మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని దుర్గంపేట ఆర్కే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ తో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఇప్పుడే పుట్టిన పసి బిడ్డదగ్గర నుండి ఆరుపదులు దాటినా అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలాగా సీఎం కేసీఆర్ కాపాడుకుంటున్నారని తెలిపారు. భర్తలను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు అన్నలా ఒంటరిమహిళలకు తండ్రిలా ఆడబిడ్డలకు మేనమామగా, అవ్వలకు పెద్ద కొడు కులా కొండంత అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనసారా ఆశీర్వదించాలని కోరారు. మహిళల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ ప థకాలు ప్రవేశపెట్టారన్నారు.

కేసీఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రి షన్‌కిట్, అమ్మ ఒడి, ఆరోగ్య లక్ష్మి, మహిళా భద్రత కోసం షీ టీమ్స్ ఇలా ఎన్నోపథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టారని కొనియాడారు. కల్యాణ లక్ష్మి కేవలం పథకం కాదని అది ఒ కవిప్లవం అని తెలిపారు. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్ళదూరం నడిచిన మహిళల కష్టాలను మిషన్ భగీరథ పథకంతో శాశ్వతపరిష్కారం చూపించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. అంగన్వాడీలకు ఆశా కార్యకర్తలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించి దేశంలో అత్యధిక పారితోషకం ఇచ్చి గౌరవప్రదంగా జీవించే అవకాశం కల్పించారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు రావాలంటే మహిళల ఆశీర్వాదం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుపై ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, ఏసీపీ శివరామయ్య మండల పరిషత్ అధ్యక్షుడు కాగితాల శంకర్, జెడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్‌ఆలీ, పరకాల, నడికుడ, ఆత్మ కూరు, సంగెం,గీసుకొండ మండలాల మహిళ ప్రజాప్రతినిధులు, ఐకేపీ, ఐసీడీఎస్ మహిళా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వివోఏ కోదాటి మంజులకు అవార్డు



నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మండలంలోని పంథిని గ్రామంలో గల శ్రీరాం గ్రామైక్య సంఘం వివో ఏ గా పని చేస్తున్న కోదాటి మంజులకు ఉత్తమ వివోఏ పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవం సదస్సు మామునూరు ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అందించే ఉత్తమ అవార్డును పంతిని వివో ఏ కోదాటి మంజుల ఉత్తమ వివోఏగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఐనవోలు ఎంపీపీ మార్నేని మధుమతి చేతుల మీదుగా మీదుగా ప్రశంస పత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా మంజులను వరంగల్ జిల్లా డీపీఎం భవాని, ఏపీఎం రాజకుమార్, వర్ధన్నపేట సీసీ గోలి కొమురయ్య, స్థానిక సర్పంచ్ ప్రేమలత పూర్ణచందర్‌రావు, గ్రామ, మండల సమైక్య ప్రతినిధులు సెర్ప్, అధికారులు, సిబ్బంది అభినందించారు.

జర్నలిస్టులు సమాజ నిర్దేశకులు : ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

సమాజ నిర్దేశకులు జర్నలిస్టులని ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఓ కార్యక్రమానికి వచ్చిన ఆయన నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా జర్నలిస్టులుగా పనిచేయడం అభినందనీయమని అన్నారు. వివిధ దినపత్రికల్లో పని చేస్తున్నా ఐక్యంగా క్లబ్‌గా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మూసిని వీర గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, గంట తిరుమల్ రెడ్డి, జంగిల్ బిక్షపతి, సందెల బాల సిద్దులు, రెడ్డె బోయిన హరికుమార్, భాస్కర్, కర్ణాకర్ మల్లేశం బాల నరసయ్యలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో నూతన అడ్మిషన్లు ప్రారంభం



నవతెలంగాణ-దంతాలపల్లి

2023-24 విద్యా సంవత్సరానికిగాను దంతాలపల్లి ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల నుండి నూతన అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ అన్నారు. ఇప్పటివరకు 20 అడ్మిషన్లు నమోదు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుందని, పిల్లలకు విద్యను అందించడంలో ముందంజలో ఉందని, దీనికి నిదర్శనం పదవ తరగతిలో 9.7జీపీఏతో పాటు మొత్తంగా 94 పాస్ పర్సంటేజ్‌తో ముందంజలో ఉందని తెలిపారు. డిఎస్‌టిపీఎస్ ఆగపేట తండా ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు అక్కడ చదువు పూర్తయిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలో జాయిన్ చేయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి, పాఠశాలలో అడ్మిషన్ డెస్క్ అందుబాటులో ఉందని దానికి ఇంచార్జ్ కుమారస్వామి, యాకుబ్ అలీ, శ్రీనివాస్, ప్రవీణ రెడ్డి, సురేందర్ గుప్తా అందుబాటులో ఉంటారని తెలిపారు.



ధృవీకరణ పత్రాల జారీలో అధికారుల నిర్లక్ష్యం తగదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

ధృవీకరణ పత్రాల మంజూరీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మానుకోట తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిపై చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ కోరారు. మంగళవారం మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ మాట్లడుతూ ఈ నెలలో అనేక రకాల ఎంట్రన్స్ టెస్టులకు, పోలీస్ ఉద్యోగాలకు వెరిఫికేషన్ అన్ని ఇప్పుడే ఉండటం వల్ల సర్టిఫికెట్‌ల కోసం విద్యార్థులు, నిరుద్యోగులు, తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నా కార్యాలయ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎక్కువ అధికారులను నియమించి ధరఖాస్తులు వెరిఫైచేసి సర్టిఫికేట్‌లు మంజూరి చేయాలని, రెన్యువల్ సర్టిఫికేట్ దరఖాస్తులు ఒకటి, రెండు రోజులలో పూర్తి చేయాలని, తహశీల్దార్ కార్యాలయంలో మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాగం లోకేశ్, మేక వెంకటేష్, ఇరుగు వెంకటేష్, వికాస్, రాంబాబు, హర్ష వర్ధన్, అశోక్, తదితర బాధితులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సంతులాల్ పోడు తండా గ్రామంలో బానోత్ శంకర్-లక్ష్మిల కుమారుడు రమేష్ వివాహానికి మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్ హాజరై వధూవరులు రమేశ్-మౌనికలకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నాయకులు గణేష్, వాంకుడోత్ రవీందర్, బానోత్ మంత్రియ పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు కేటాయించాలని మండల తహసిల్దార్ గంగాభవానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యమ సమయం నుండి తాము పని చేస్తున్నామని ఇప్పటివరకు తమకు ఇండ్ల స్థలాలు కేటాయించలేదని ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టుల సంఘం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

5వ నేషనల్ ఫెడరేషన్ కప్ పోటీల్లో గుజరాత్ పై స్వర్ణం గెలిచిన బాలికలను, పూణె పై రజితం గెలిచిన బాలురను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాండి అసోసియేషన్ ఆఫ్ తెలగాణ అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, కోచ్ నసీరొద్దిన్, మేనేజర్ హేమ తదితరులు పాల్గొన్నారు.


కుక్కల దాడిలో దుడ్డే మృతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

కుక్కల దాడిలో దుడ్డే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కొన్నె గ్రామంలో ఏదుల బాబుకు చెందిన పాలు త్రాగే దుడ్డేపై కుక్కలు దాడి చేయడంతో దొడ్డే అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ 30 వేల రూపాయల వరకు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా ఉరుకుప్పల దాడిలో గతంలో కూడా మీ గ్రామంలో అనేకమార్లు మేకలు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని గ్రామస్తులు అన్నారు. కుక్కల భారీ నుండి పశువులను, ప్రజలను కాపాడాలని అలాగే బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ అన్నారు. అవుతాపురం గ్రామానికి చెందిన ఆలేటి సాలమ్మ గద్దల చంద్రయ్య ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఇరు కుటుంబాలకు 50 కేజీల చొప్పున క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను కాంగ్రెస్ అండగా నిలుస్తుందన్నారు. గత కొంతకాలంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలకు మరింత సేవ చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమచారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామీ, గద్దల సుధాకర్, గడెరాజు వెంకటేష్, పగిడిపాల గోపాల్, బొదేపెల్లి సందీప్, బొమ్మరబోయిన ప్రభాకర్, సోమయ్య రవి, రాజు, సాయి, కోట సురేష్, కమ్మగాని ఐలయ్య, తాండాల శ్రీకాంత్, కోతి శ్రీకాంత్, ఓరుగంటి శివ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, మళ్లీ విజయం మాదేనని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రఘునాథపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి నిడిగొండలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నియోజవర్గంలో నిర్వహిస్తూ ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పల్లెల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆదరిస్తున్నారని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ తర్వాత అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకే దశాబ్ది ఉత్సవాలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి గృహలక్ష్మి కింద 3000 మంజూరయ్యాయని త్వరలో ప్రతి గ్రామానికి కేటాయించనున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు వరుసగా గెలిపించారని, మరోసారి తనని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, మున్సిపట్ల విజయ్, అశోక్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, చైర్మన్ చీమలపాటి రవీందర్, జీ.మహిళ నియోజకవర్గ నాయకులు మట్లపల్లి సునీత రాజు, తిపారపు రమ్య బాబురావు, తిప్పారపు మమత భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ మాల రాజు, బాబురావు, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేదల జోలికివస్తే పాలకులకు పుట్టగతులుండవ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో పేదలేసుకున్న గుడిసెలను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి రామ్మూర్తి ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రభుత్వమే దరఖాస్తులు పెట్టుకున్న బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, 58 59 జీవో కింద పట్టాల పంపిణీ చేయాలని, ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఖాళీ స్థలాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రామ్మూర్తి డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల్ని సమీకరించి ఇళ్లస్థలాలు దక్కించుకునేంత వరకు ఆందోళన పోరాటాలుకొనసాగిస్తామని రామ్మూర్తి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

గుడిసెలు కూల్చడం దుర్మార్గం : సీఐటీయూ

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని పేదలు, అసంఘటిత రంగ కార్మికులు వేసుకున్న గుడిసెలను కూల్చడం దుర్మార్గమైనచర్యని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ విమర్శించారు. ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికీ రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తామని చెప్పే పాలకులు రాజ్యాంగాన్ని విస్మరించడం వల్లనే పేదలు గూడు కోసం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల గుడిసెల పట్ల దుర్మార్గమైన చర్యలను విడనాడి పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేని యెడల పేదల, కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

పేదల జోలికి వస్తే పాలకులకు పుట్టగతులు ఉండవు

సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు

కేసముద్రం రూరల్ : పేదల జోలికి వస్తే పాలకులకు పుట్టగతులు ఉండవని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు హెచ్చరించారు. కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ నగర్‌లో సీఐటీయూ అత్యవసర సమావేశం మట్టి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్ పాల్గొని మాట్లాడారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సర్వేనెంబర్ 255/1 ప్రభుత్వ స్థలంలోగత కొంత కాలంగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలను అమానుషంగా మున్సిపల్, రెవిన్యూ శాఖ ,పోలీసులు దౌర్జన్యంగా గుడిసెలు తొలగించడాన్ని ఖండించారు. ప్రభుత్వ భూ ములను రాజకీయ నాయకులు బడా బాబులు వందల ఎకరాలను కబ్జా చేస్తుంటే చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం నిరుపేద ప్రజలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే మాత్రం దౌర్జన్యంగా గుడిసెలను తొలగించడం కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. ఒక పక్క బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని వాళ్లకు ఇల్లు కట్టిస్తామని చెప్తూ ఉంటే మరోపక్క ఇల్లు లేని ప్రజలు గుడిసెలు వేసుకుంటే గుడిసెలు తొలగించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలి ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వీరయ్య, సురేష్, బి.నరేష్, జే.శ్రీను, జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల కూల్చివేతకు నిరసన...

గార్ల : మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములలో నీడవ నీడ లేని అభ్యాగులు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, మున్సిపాల్ అధికారులు అక్రమంగా కూల్చడం హేయమైన చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. మానుకోట పట్టణంలోని నూతన జిల్లా కలెక్టర్ సమీపంలో గత కొన్ని నెలలుగా పేదలు వేసుకున్న గుడిసెల ను ప్రభుత్వ అధికారులు తొలగించడాన్ని ఖండిస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉండడానికి జానెడు జాగా లేని నిరుపేద కుటుంబాలు ఉండటానికి ఇంటి స్థలాలు, ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదల గుడిసెలను అకారణంగా తొలగించడం ప్రభుత్వానికి తగదని అన్నారు. తక్షణమే అధికారులు పేదలు వేసుకున్న గుడెసెలను తొలగించడం ఆపు చేసి గుడిసెలు వేసుకున్న పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో జిల్లా కమిటీ సభ్యులు కందునూరి కవితా, మండల కమిటీ సభ్యులు మేదరమెట్ల గిరిప్రసాద్, వి.వెంకటేశ్వర్లు, ఏ.వీరస్వామి, ఎ.సత్యవతి, ఎ.రామకృష్ణ, జి.శ్రీను, ఆర్.శ్రీను,ఎస్.పవన్ కుమార్, బిక్షం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నిరుపేదల ఇం డ్లను అమానుషంగా తొలగించడం సరైనది కాదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు శెట్టివెంకన్న, మండల కార్యదర్శి ఉప్పనపెల్లి శ్రీనివాసరావులు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారికి హక్కు పట్టాలు ఇవ్వాలని లేని యెడల సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు

నెల్లికుదురు : నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ప్రభుత్వం కూల్చడం అన్యాయమని సీపీఎం మండల కార్య దర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ప్రభుత్వంపై మండిపడ్డారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో సీపీఎం పార్టీ నాయకులు మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నామని చెప్పుకుంటూ మరోపక్క అధికారుల చేత పేదప్రజలు వేసుకున్న గుడిసెలను కూల్చడం ప్రభుత్వానికి న్యాయమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లాలో వేసుకున్న పేద ప్రజల గుడిసెలు తిరిగి మళ్లీ వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజ లందరి కలుపుకొని ప్రభుత్వంపై తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెల కూల్చివేత ఖండించండి

వ్యాకాస జిల్లా అధ్యక్షులు మండ రాజన్న

బయ్యారం : ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేదలను అమానుషంగా మున్సిపల్, రెవెన్యూ శాఖ, పోలీసులు గుడిశెలు తొలగించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ భూములుంటే ఇళ్ళ స్థలాలిస్తాం, డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇస్తాం అని కెసిఆర్ ప్రభుత్వం స్వయంగా ప్రకటించారని, ఇటీవల జరిగిన కేబినెట్‌లో కూడా నిర్ణయం తీసుకున్నట్లు మీడియాతో చెప్పారని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాపితంగా ఇళ్ళ స్థలాలు పంపిణీ చేస్తామని ప్రకటించిన తర్వాత కూడా స్థానిక ఎమ్మెల్యే చట్టధిక్కారానికి పాల్పడడం అత్యంత బాధ్యతారహిత్యమని, స్థానిక మంత్రి వీరికి మద్దతివ్వడం మరింత బాధాకరమైనదని, సామాజిక తరగతులమని చెప్పుకుంటూ అదే సామాజిక తరగతులపై పోలీసుతో దాడులు చేయించడం క్షంతవ్యం కాదని, ఇప్పటికే ఎమ్మెల్యే, మంత్రి పై గుడిసెవాసులు తీవ్ర ఆక్రోశంతో ఉన్నారని అన్నారు.ఇప్పటికైనా వారికి ఇంటి స్థలాలు ఇల్లు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు. బల్లెం ఆనంద రావు, తుడుచు యాదగిరి, వెంకన్న, అప్పయ్య, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







పేదల గుడిసెలు కూల్చడం దారుణం : సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.మోహన్



దంతాలపల్లి : మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమిలో పేదల గుడిసెలు కూ ల్చడం దారుణమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మో హన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, వీరభద్ర చారి, కే.రామేశ్వరం, వెంకట నరసయ్య, కందుకూరి సుధాకర్, వీరన్న, లిం గన్న, ఎస్.వెంకన్న తదితరులు ఉన్నారు.

గుడిసెలను కూల్చేయడం దుర్మార్గపు చర్య : కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్



నరసింహులపేట : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో పేదలేసుకున్న గుడిసెలను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ ప్రభుత్వం పై మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల్ని సమీకరించి ఇళ్లస్థలాలు దక్కించుకునేంతవరకు ప్రజలకు అండగా ఉంటూ ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని యాకుబ్ హెచ్చరించారు.

రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

నవతెలంగాణ-బయ్యారం

డెబ్బై శాతం సబ్సిడీ పై రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని రైతులకు అవసరమైన విత్తనాలను అందించాల్సిన ప్రభుత్వం ఇంతవరకు ఉలుకు పలుకు లేకుండా ఉందని, మరోవైపు నకిలీ విత్తనాలు అప్పుడే రైతుల ముంగిట్లోకి వచ్చేసాయని అన్నారు. అక్కడక్కడ నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని విక్రేతలను అరెస్టు చేసిన ఘటనలు కూడా జరుగుతున్నాయని, అలాంటి విత్తనాలను నాణ్యత ప్రమాణాలతో రైతులకు అందించే ప్రణాళికను ప్రభుత్వం రూపొందించడం లేదని ఫలితంగా రైతులకు ప్రైవేటు వ్యాపారుల వద్ద నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి దారుణంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు.అనంతరం మండల తహశీల్దార్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు మోకాల మురళీ కృష్ణ,ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు రామగిరి బిక్షం,బానోత్ నర్సింహా, నాయకులు తుడుం వీరభద్రం, ఇర్రి రవి, పాక వెంకన్న, నాదెండ్ల శ్రీనివాస్, గౌని భద్రయ్య, జెరిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





గార్ల : ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్య వర్గం పిలుపు మేరకు రైతుల సమస్యను పరిష్కరించాలని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు నాదెండ్ల శ్రీనివాస్, పాక వెంకన్న, గురువయ్య, గౌని మల్లేష్,పెంటయ్య, వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



సమాజానికి వేగుచుక్కలు 'మహిళలు'

రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా. రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఆశా, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచి సమాజంలో గౌరవం కల్పించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందని, సమాజానికి వేగుచుక్కలు 'మహిళలు' అని రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య వర్ణించారు. 10 యేండ్ల గడిచిన పాలనను పురస్కరించుకొని 21రోజులు జరిపే రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో సీడీపీఓ ఫ్లోరెన్స్ అధ్యక్షతన జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏపీఎం కవిత ప్రగతి నివేదిక చదివి వినిపించారు. తెలంగాణ రాకముందు మహిళా అభివృద్ధి, వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆత్మగౌరవంతో బతికే విధంగా అనేక సంక్షేమ పనులను చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం సంఖ్యాపరంగా పురుష సమాజం కంటే, స్త్రీ సమాజం ఎక్కువ అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతానికి మహిళలే ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. అధిక సంఖ్యలో బాల్య వివాహాలు అరికడుతున్నమంటే క్షేత్రస్థాయిలోని ఆశా, అంగన్ వాడీల వల్లే సాధ్యపడుతుందని అన్నారు. ఐక్యరాజ్యసమితిలో కేసీఆర్ పాలనను గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఏసీపి రఘుచందర్, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసీలు గన్ను నర్సింహులు, గుర్రం రాజు, ఏపీఎం కవిత, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, వివోలు వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా ఒకరి మృతి-నలుగురికి గాయాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

పంచాయతీకి వచ్చి తిరుగు ప్రయాణం ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని బసిరెడ్డి రోడ్డులో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పంచాయతీ విషయమై బచ్చన్నపేటకు వచ్చి తిరిగి వెళుతుండగా ఆటో బోల్తా పడడంతో బండ నాగారం గ్రామానికి చెందిన పాము అండాలు భర్త మల్లయ్య ఆటోలోనే మృతి చెందిందని తెలిపారు. కొడవటూర్‌కు చెందిన విజయ ,పోచమని, చెట్టే సిద్దయ్య, డ్రైవర్ లకు తీవ్ర గాయాల అవడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై నవీన్ కుమార్ పరిశీలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





ప్రేదల జోలికివస్తే పాలకులకు పుట్టగతులుండవు

మండల కార్యదర్శి ఎండీ యాకుబ్



నవతెలంగాణ-తొర్రూరు

మేమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని జీవిస్తు న్న వారిని అమానుషంగా మున్సిపల్, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖల అధికారులు గుడిశెలు తొలగించడను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మండల కార్యదర్శి మహమ్మద్ యాకుబ్ అన్నారు. మంగళ వారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో యాకుబ్ మాట్లాడుతూ తోపుడు బండ్ల కార్మికులు రోజుకూలి పని చేసుకునే కూలీలు గుడి సెలు వేస్తే తొలగించడం దుర్మార్గమని అన్నారు. జిల్లా కేంద్రంలో గుడిసె లేసిన పేదలు తిరిగి అట్టి స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని వారికి అండగా సిపిఎం పార్టీ ఉంటుందన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరిని సమీకరించి, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని మహమ్మద్ యాకోబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్‌కు డప్పు చప్పుళ్ల, కోలాటాలు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్,ఎంపీ మాలోతు కవిత, మహబూబాద్ కలెక్టర్ శశాంక్, మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ మహిళా సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శమని, 9 ఏండ్లలో దేశంలోనే ఎక్కడాలేని విధంగా పథకాల అమలు చేయడం జరిగిందని, త్వరలో గృహలక్ష్మి పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదుగాలన్న ఉద్దేశంతో విలేజ్ ఎంటర్ ప్రైజెస్ కార్యక్రమంతో వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామ సంఘం నిధుల ద్వారా రుణాలను ఇస్తూ జీవనోపాధిని కల్పిస్తుందని, మహిళా సంక్షేమ కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మహిళలందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మార్కెట్ కమిటీ చైర్మన్ సుహాసిని, కేసముద్రం ఎంపిపి ఓలం చంద్రమోహన్, డాక్టర్ సీతాలక్ష్మి, ఎంపీపీ సుజాత జెడ్పిటిసిలు, ప్రియాంక,రావుల శ్రీనాద్ రెడ్డి, కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్ ఎంపీటీసీ ఆగే మంజుల, సట్ల వెంకన్న, మహబూబాబాద్ జిల్లా సర్పంచ్ ఫోరంలో అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు నజీర్ అహ్మద్ కమటం శ్రీను, కేసంద్రం బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు వీరు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, అంగన్వాడీ టీచర్లు, ఐ.కే.పి సిబ్బంది, ఐకెపి విఓఎలు అధికారులు పాల్గొన్నారు.

సీజన్ వచ్చినా... కదలని ధాన్యం రాశులు

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నర్సింహులపేట

నాట్లు వేసే సీజన్ వచ్చినాగాని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం రాశులు కదలడం లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వంతడపుల స్టేజీతో పాటు రెండు కేంద్రాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు ఇంతవరకు వడ్లు కొనుగోలులో కొనుగోలు కేంద్రం విఫలమైందని, మాటల ప్రభుత్వమేనని చేతల్లో లేదని ఆయన అన్నారు. రైతుల మీద చిత్తశుద్ధి లేదని ధాన్యం తరలించాలంటే వాహనాలు కూడా సమకూర్చడం లేదని దీన్ని దృష్టి మరల్చడాని దశాబ్ది ఉత్సవాల పేరిట చికెన్, మటన్‌లతో భోజనాలు పెట్టి ప్రజలను అయోమయాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సీపీఎం పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం లారీలకు సప్లై చేసి వారం రోజులు డబ్బులు పడేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్రాన్స్ఫార్మర్లలో దొంగిలిస్తున్న తీగల ముఠా అరెస్ట్



నవతెలంగాణ-బచ్చన్నపేట

ట్రాన్స్ఫార్మర్లలోని తీగలను తీసి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకున్నట్లు ఏసిపి కొత్త దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలుపుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలానికి చెందిన పోల సిద్ద య్య, వనం నాగయ్యలను పట్టుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే వీరితోపాటు ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు మొత్తం ఐదుగురు వ్యక్తులు జిల్లాలోని దేవరుప్పుల లింగాల ఘనపూర్, రఘునాథపల్లి బచ్చన్నపేటలలో ఏడుచోట్ల 210 కేజీల రాగి తీగ దాని విలువ రెండు లక్షల పదివేలు ఉంటుందని అన్నారు. బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జమానుద్దీన్, బి అనిల్ కుమార్ జనగామ క్రైమ్ టీం ఏఎస్ఐ శ్రీనివాసరాజు, కానిస్టేబుల్ రమణ మహేష్‌లు కలసి చాకచక్యంగా ఇద్దరిని పట్టుకున్నారని మిగతా ముగ్గురుని కూడా త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈరోజు వీరి వద్ద నుండి 130 కేజీల లక్ష 30 వేల విలువగల రాగి తీగ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే దొంగలను పట్టుకున్న పోలీసులను అభినందించారు. వీరి వెంట బచ్చన్నపేట ఎస్సై నవీన్ కుమార్, కానిస్టేబులు ఉన్నారు.

మున్నూరు కాపు స్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణ మున్నూరు కాపు స్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు జిల్లా నాయకులు బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీలకు లక్ష రూపాయల పథకాన్ని మున్నూరు కాపులకు కూడా వర్తింపజేయాలని కోరుకుంటూ ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయాన్ని కల్పించడం కోసం రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని జనాభాలో 18 శాతం ఉన్న మున్నూరు కాపులను గుర్తించి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు

నాటు కోళ్ల పంపిణీ

నవతెలంగాణ-దంతాలపల్లి

హరి రాజా నాటు కోళ్ల పెంపకంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని బాలవికాస సాంఘిక సేవ సంస్థ మండల కోఆర్డినేటర్ కందుకూరి సుకన్య చెప్పారు. మండల కేంద్రంలోని బాలవికాస సాంఘిక సేవ సంస్థ కార్యాలయంలో మంగళవారం ప్రజల భాగస్వామ్యంతో మహిళలకి 210 హరి రాజా నాటు కోళ్లను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ మనం పండించే ఉత్పత్తులకు మార్కెట్ కల్పించాలని లక్ష్యంతో నాటు కోళ్లను మహిళలకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, యాకలక్ష్మి, స్వర్ణలత, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.



బడిబాట పోస్టర్ల ప్రదర్శన



నవతెలంగాణ-ఐనవోలు

ఉడుత గూడెం పాఠశాలలో అభ్యసన ఫలితాల పోస్టర్ల ప్రదర్శనచేశారు. రెండోదశ బడిబాట రెండో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి ఆశించిన అభ్యసన ఫలితాలకు సంబంధించిన పోస్టర్లను తరగతి గదిలో సబ్జెక్టు వారీగా ప్రదర్శించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు ఆయా తరగతులలో విషయాల వారీగా నేర్చుకోవాల్సినటు వంటి అంశాలకు సంబంధించిన పోస్టర్లను విద్యాశాఖ ఆదేశానుసారం తరగతి గదులలో ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌పి ఫ్యానల్స్ ద్వారా విద్యాబోధన సులభతరం



నవతెలంగాణ-పర్వతగిరి

ఐఎఫ్‌పి ఫ్యానల్స్ ద్వారనే విద్యాబోధన సులభతరం అవుతుంది అని మండల నోడల్ అధికారి లింగారెడ్డి తెలిపారు.మండలం లోని గోపనపల్లి ఉన్నత పాఠశాల, కొంకపాక ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న మనఊరు-మనబడి పనులను మంగళవారం మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోపనపల్లి పాఠశాలలో ఐఎఫ్‌పి ప్యానెల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎఫ్‌పి ప్యానెల్స్‌ద్వారానే విద్యాబోధన సులభతరమవుతుందన్నారు. మనవూరి మనబడి స్కీమ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు పటిష్ఠం అవుతున్నాయని తెలిపారు.

ఈసెట్‌లో చరణ్‌తేజారెడ్డికి స్టేట్ 5వ ర్యాంకు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని గంటూర్‌పల్లికి చెందిన కడిపికొండ శ్రీనివాస్‌రెడ్డిస్వప్న దంపతుల కుమారుడు చరణ్‌తేజారెడ్డికి మంగళవారం విడుదల చేసిన ఈసెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకొని ఈసెట్‌లో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించిన చరణ్‌తేజారెడ్డిని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

బావిలో పడి విద్యార్థి మృతి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ప్రమాదవశాత్తు బావిలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని ముల్కనూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మంగ శివకుమార్ వయసు(14) తమ వ్యవసాయ బావి వద్ద ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. శివకుమార్ హుస్నాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా నాజియసల్మా

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కేజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గా నాజియ సల్మా నియమితులయ్యారు. మొన్న జరిగిన బదిలీలలో సిద్దిపేట జిల్లా నుండి పర్వతగిరికి వచ్చారు. ఈ స్పెషల్ ఆఫీసర్ సల్మా తో పాటు తెలుగు, బయోసైన్స్, హిందీ, మ్యాథ్స్, సీఆర్‌టిలు కూడా కొత్తగా జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం స్పెషల్ ఆఫీసర్ నాజీయ సల్మా విలేకరులతో మాట్లాడారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి వరంగల్ జిల్లాలో నే పర్వతగిరి కేజిబివి కి మంచి పేరు తీసుకురావడానికి సమిష్టిగా కషి చేస్తామని తెలిపారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి కషి చేస్తామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా జరిగింది ఈ సందర్భంగా 36ఏళ్ల అనంతరం కలుసుకోవడం సంతోషంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు పాఠశాలలో చదివిన అనుభూతులను ఒకరికొకరు నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు మృతిచెందిన గురువులు,తోటి స్నేహితులకు నివాళులర్పించారు. అనంతరం సమ్మేళనానికి విచ్చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సదాశివరెడ్డి ప్రభాకర్ రమేష్ కొమురయ్య శ్రీనివాస్ సదాలక్ష్మి అనిత ఆశాలత సంపత్ రవీందర్ నాగిరెడ్డి రజిని నరేందర్ లతోపాటు 80 మంది పాల్గొన్నారు.

బీసీ రుణాల దరఖాస్తుల గడువు పెంచాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

బీసీ వత్తిదారుల రుణాల గడువు పెంచాలని రజక వృత్తిదారుల సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి అన్నారు. మంగళవారం రామ్‌నగర్‌లోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వృ త్తిదారులను ఆర్థికంగా ఆదుకోవడానికి సహకారం ప్రకటించినందుకు, ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. అలాగేలబ్ధిదారుల ఇబ్బందుల వల్ల దరఖాస్తుల గడువును జులై 10 వరకు పొడిగించాలని కోరారు. తరతరాలుగా సేవ వత్తులను నమ్ముకొని లక్షలాది కుటుంబాలు, వేలాది సంవత్సరాలుగా వెలకట్టలేని చాకిరి చేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకం, ఆధునిక ధోబిఘాట్‌ల నిర్మాణాలు, కొంత ఉపాధికి అవకాశం కల్పించిందని, అదేవిధంగా రుణాలు వత్తిదారులందరికీ ఇవ్వాలన్నారు. విధివిధానాలను పెంచి రాష్ట్ర ప్రభుత్వం వత్తిదారుల సంఘాలతో సమావేశాలు జరిపి సమాచారాన్ని, అభిప్రాయాలు, తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కల్లేపల్లి బాబు, జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి మొగిలి, రాచర్ల రమేష్ ,నగేష్, శ్రీనివాస్, సంపత్, శ్రీమాతా, స్వప్న, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడుతాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా సింగారం డబ్బాల ప్రాంతంలో గల సర్వే నెంబర్ అరవై ఒకటి బై ఏ లో గల 789 నెంబర్ గల ప్లాట్లలో హైదరాబాద్‌కు చెందిన క్రాక్ అనే డెవలప్‌మెంట్ కంపెనీ లీజుకు తీసుకొని అందులో పనులు ప్రారంభించగా ఆ ప్రాంతానికి సంబంధించిన కొంతమంది మనుషులతో రావుపద్మ, అమరేందర్ రెడ్డి అనే ఇద్దరు దౌర్జన్యంగా అక్కడ అభివృద్ధి జరుగుతున్న పనులను ఆపి అక్కడ ఉన్నటువంటి వస్తువులను చిందర వందర చేసి కొన్ని వస్తువులను ఎత్తుకుపోవడం జరిగిందని మా వద్ద పూర్తి వివరాలతో కూడినపత్రాలు ఉన్నాయని మీ వద్ద ఏమైనా పత్రాలు ఉంటే తీసుకొని న్యాయపరంగా కోర్టులో కొట్లాడి గెలిచి సంబంధిత జాగ పైకి రావచ్చని అలాకాకుండా విధ్వంసాలకు గురిచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మా పనులకు ఆటంకం కల్పిస్తున్నారని వెంటనే తమ వద్ద ఉన్న ఏ డాక్యుమెంట్ తీసుకొని వచ్చినా కూడా అది సక్రమమైన డాక్యుమెంట్ అయితే అట్టి భూమిపై నుండి మేము వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నామని బిల్డర్ ప్రహ్లద్ భూయజమాని తెలియజేయడం జరిగింది.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లకు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవంను పురస్కరించుకొని శాయంపేట మండలంలో పనిచేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లు శాలువా, మెమెంటోతో సత్కరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సామల గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలలో ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు సునీత, మంజులతో పాటు, గట్లకానిపర్తి, ప్రగతి సింగారం అంగన్వాడీ టీచర్లుసత్యవేణి,పద్మజలను సత్కరించారు.

గొర్రెలకు అందుబాటులో టీకాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

గొర్రెల పెంపకంలో నష్టాన్ని నివారించేందుకు నీలి నాలుక వ్యాధి నిరోధక శక్తిని పెంచే టీకాలు అందుబాటులో ఉన్నాయని మండల పశువైద్యాధికారి డాక్టర్ ధర్మానాయక్ తెలిపారు. మంగళవారం పశువైద్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత వేడి వాతావరణం తగ్గిన వెంటనే గొర్రెలకు టీకా కార్యక్రమం నిర్వహిస్తామని, పెంపకందారులు ప్రైవేట్ టీకా కొన తెలగోలు చేసి నష్టపోవద్దని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం నిరంతరం శ్రమించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం మంగళవారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించి ఉద్యమకారులందరూ ఏకగ్రీవంగా చర్చించి తెలంగాణ ఉద్యమకారుల ఆకలి కేకల ఫోరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన పడక్ కమిటీని ఏకగ్రీవంగా నిర్వహించారు. కమిటీ కన్వీనర్ గా బొట్ల పవన్, కో కన్వీనర్లుగా మాలోతు నముకు, పరికి కోరనేలు, బత్తిని మల్లయ్య, గోనెల నరహరి, వేముల రాజు, మామిళ్ళఐలయ్య, నరసయ్య, కుమారస్వామి, రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మార్వో కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకలి కేకల ఫోరం అధ్యక్షుని ఆధ్వర్యంలో వినతులతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

పేద గుడిసెవాసులపై దమనకాండను ఆపాలి

సీపీఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రంలో నిరుపేదలు వేసుకున్న గుడిసె వాసులపై రెవెన్యూ అధికారులు పోలీస్ ల దౌర్జన్యం ఆపాలని సిపిఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ అన్నారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల ఐక్య వేదిక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు పోలీసులు పేదల ప్రజల పై లాఠీ ఛార్జ్ చేయడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇండ్లు లేకుండా ఉండకూడదు అన్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎవరికి ఇండ్లు ఇచ్చారో చూపివ్వాలి అని అన్నారు. తొమ్మిదేళ్ల నుండి నుండి ప్రజలు చూసి చూసి ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ఇదిలావుండగా మహబూబాబాద్ జిల్లాలో గుడిసెవాసులపై ఉద్రిక్త వాతావరణం మారింది పేదప్రజల వైపు ఉండాల్సిన ప్రభుత్వాలే దమన కాండ చేస్తున్నారని అన్నారు నూతన కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో నివసిస్తున్న పేదల ఇండ్లను రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఇవాళ ఉదయం తొలగించారని దీంతో అక్కడకు వచ్చిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో నిరాశ్రయులైన వారందరూ ఆందోళనకు దిగారని మా ఇండ్లను ఎలా తొలగిస్తారంటూ అడ్డుకున్నారన్నారు. పోలీసులు ఎంట్రీ ఇచ్చి ఆందోళన చేస్తున్న వారిని నెట్టి వేయడంతో అక్కడున్న పేదలంతా ఎంత బ్రతిలాడిన వినకుండా రంగంలోకి దిగినరెవెన్యూ, మున్సిపల్ అధికారులు అక్కడకు వచ్చి ఆస్థలంలో డేరాలు వేసుకుని జీవనం సాగిస్తున్న వారిపై ఇంతఘోరంగా ఈడ్చుకుంటూ కొడుతారా అని మండిపడ్డారు. ఇప్పటికే మూడు సార్లు గుడిసెలు తీసివేయడం పేదప్రజల్ని కొట్టడం కరెక్ట్ కాదన్నారు. ఆరుమాసాల నుండి ఉంటున్న ఇళ్లను తీసివేస్తే పేద వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.గుడిసె వాసులందరు పిల్లలతో ఎక్కడికి వెళ్లాలంటూ సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇది ప్రభుత్వ స్థలమని ఇందులో నివసించడానికి అనుమతి లేదంటూ అధికారులు అనడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికి పట్టాలు ఇచ్చి డబల్ బెడ్రూమ్ కట్టివ్వాలని ప్రభుత్వాని హెచ్చరించారు. లేనిపక్షంలో రాష్ట్రంలో గుడిసె వాసులందరు కలసి పెద్దఎతున్న ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గణేపాక ఓదెలు, మాలోతు ప్రత్యుష, సాంబమూర్తి, లక్కరమేష్, ఎం.జ్యోతి, టి రత్నం, యస్ దాసు, శాఖ కార్యదర్శులు శాగంటి, ప్రభాకర్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, అర్ సందీప్ ,ఉసిల్ల కుమార్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కేసీఆర్ అధిక ప్రాధాన్యత

నవతెలంగాణ-నర్సంపేట

తొమ్మిదేన్నరేళ్ల సీఎం కేసీఆర్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యనిచ్చి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పెద్దిసుద ర్శన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్దిఉత్సవాల్లో మంగళవారం తహశీల్దార్ వాసంరాంమూర్తి అధ్యక్షతన నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. మహిళలు నై పుణ్యత సాధించడంలో చురుకైనపాత్ర పోషించగల రన్నారు. అవకాశం ఇస్తే అన్నిరంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకోవడంలో ఈ ప్రాంత మహిళలు చైతన్యవంతంగా ముందడుగు వేస్తున్నారన్నారు.ప్రభుత్వం మహిళా సాధికారితకు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వావలంభనకై అనేక సంక్షేమ పథకాలు, అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. మహిళలు స్వేచ్ఛాయుత జీవనంలో కుటుంబాన్ని చక్కదిద్దడంలో కీలక పాత్రను కనబరుస్తున్నారన్నారు. విద్యా, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేకరంగాల్లో తమ సత్తా చాటుకోవడం అభినందనీయమన్నారు. ఆర్థిక స్వాలంబనకై మహిళా సమాఖ్య సంఘాలకు బ్యాంకు రుణాలు, మహిళా రైతు ఉత్పాదక సంఘాలకు(ఎఫ్‌పీవో) బ్యాంకురుణాలు అందజేస్తుందని తెలిపారు. ఈ పథకాలతో మహిళల్లో ఆత్మగౌరవం, ఆత్మసై ర్యం పెరిగిందని తెలిపారు. ఇటీవల నియోజక వర్గంలో నిర్వహించిన క్రీడల్లో 8వేలమందికి పైగా పాల్గొని మహిళలు తమ నైపుణ్యతను చాటడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చేఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల్లో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనపర్చిన ఉద్యోగులను సన్మానించారు. క్రీడోత్సవాల్లో గెలిచిన జట్లులకు బహుమతులను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్ల ప్రదర్శనను ఎమ్మెల్యే అధికారులు, మహిళలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వినీతానాజీవాకాడే, ఆర్డీవో సీ.శ్రీనివాసులు, జెడ్పీ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ పెద్దిస్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ఎంపీపీ, జెడ్పీటీసీలు, పలు శాఖల అధికారులు, ఐసీడీఎస్, ఐకేపీ, మెప్మా, వైద్యారోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కీచక బాబా బాగోతాన్ని బట్టబయలు చేసిన టాస్క్‌ఫోర్స్

ఏనుమాముల ప్రాంతానికి చెందిన షైక్నాల లబ్బే అరెస్ట్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల కాలంలో దొంగ బాబాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజల నమ్మకాలను సొమ్ము చేసుకుంటూ.. గల్లీకో నకిలీ బాబా తయారవుతున్నాడు. ఈజీ మనీ కోసం ప్రజల అమాయకత్వమే పెట్టుబడిగా ఈ బాబాలు దందాలు సాగిస్తున్నారు. ఫేక్ బాబాల ఘటనలు ఎన్ని వెలుగు చూసినా.. జనాలు మాత్రం ఎవరినో ఒకరినినమ్మడం.. వాళ్లకు తెలియకుండానే మోసపోవడం నిత్యకత్యమైంది. దేవుడిపై ఉన్న భక్తి, నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని అమాయక ప్రజల్ని దొంగ బాబాలు సులభంగా బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా వరంగల్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో దొంగ బాబాలపై నిఘాపెట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం ఏనుమముల ప్రాంతంలో కీచక బాబా షైక్నాలా లబ్బే (58) బాగోతాన్ని బట్టబయలు చేశారు. దీనికి సంబంధించి టాస్క్ ఫోర్స్ ఏసిపి జితేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఏనుమాముల ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కీచక బాబాగా అవతారమెత్తి తన మంత్రశక్తులతో కుటుంబంలో ఏమైనా కలహాలు, భార్యభర్తల మధ్య తగాదాలు, ఆరోగ్య సమస్యలు ఉంటేవాటిని పరిష్కరిస్తా అని నమ్మించి పలువురు మహిళలు, యువతులను లోబరుచుకున్నాడు. మాయమాటలు చెప్పి కామకోరికలు తీర్చుకునేవాడు. మరో వివాహితపై కన్నేసిన దొంగబాబా.. ఆమెకు తన భర్తతో ఉన్న విభేదాలను దృష్టిలో ఉంచుకొని, పూజలు చేస్తున్నట్లు నటించి ఆమెపై అత్యాచారం చేశాడు. భయపడిపోయిన ఆమె అసలు విషయం ఇంట్లో చెప్పింది. బాధితురాలును వెంటబెట్టుకుని కుటుంబసభ్యులు టాస్క్‌ఫోర్స్ పోలీసులను ఆశ్రయించడంతో కీచక బాబా చీకటి యవ్వారం బయటపడింది. రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు కీచక బాబాని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ప్రశ్నించగా తాను తమిళ నాడు చెందినవ్యక్తిఅని, దాదాపు 40 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చి స్థిరపడినట్లు తెలిపారు. నిందితుని నుండి పోలీసులు రూ.25వేల న గదు,వనమూలికలు, నూనెడబ్బాలు, దిష్టిగురుగులు, నిమ్మకాయలు, తాయత్తులు, ఎర్ర, నల్లదారాలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణనిమిత్తం నిందితుడిని ఏనుమాముల పోలీసులకు అప్పగించారు. కాగా దొంగబాబాని చాకచక్యం గా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్‌రావు, జనార్ధన్‌రెడ్డి, ఎస్ఐలు శరత్ కుమార్, లవనకుమార్, హెడాకానిస్టేబుల్ స్వర్ణలత, కానిస్టేబుళ్ళు రాజేందర్, కరుణాకర్, శ్రావణ్ కుమార్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

కృష్ణా కాలనీలో సీసీ రోడ్డు వెడల్పుకు కార్పోరేటర్ హామీ

'నవతెలంగాణ' ఎఫెక్ట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 4వ డివిజన్ కృష్ణకాలనీ రోడ్ నెంబర్ 1లో సీసీ రోడ్డు వేయాలని స్థానిక మహిళలు ఆందోళనకు దిగిన విషయంపై 'నవతెలంగాణ' దినపత్రికలో ఈ నెల 8న ప్రచురితమైన కథనానికి స్థానిక కార్పోరేటర్ అశోక్‌యాదవ్ స్పందించారు. గత కొంతకాలంగా కాలనీ రహదారి ఇరుకుగా ఉందని కొంత మంది నిబంధనలకు విరుద్ధంగా సెట్ బ్యాక్ కాకుండా రోడ్డుపైనే మెట్లు ఏర్పాటు చేయడం, వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల కాలనీ నుంచి రాకపోకలు సాగించడం ప్రాణసంకటంగా మారిందని కాలనీవాసుల ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ కాలనీ వాసులను కలిసి మాట్లాడారు. ఇరుకుగా ఉన్న కాలనీ రోడ్డును వెడల్పు చేసేందుకు స్థానికులు సహకరిస్తే రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

కాలనీవాసులతో మాట్లాడి కాలనీలో కొలతలు తీసుకొని ఎంత సెట్ బ్యాక్ జరగాలో స్థానికులకు తెలిపారు. కార్పోరేటర్ అశోక్‌యాదవ్ హామీతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో రోడ్డు వెడల్పు చేసి రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా అన్నివర్గాల ప్రజలను ఒక్కత్రాటిపైకి తీసుకువచ్చి కాలనీవాసులకు ఇబ్బంది కలుగకుండా చూస్తామని హామీ ఇవ్వడం పట్ల కాలనీవాసులు కార్పోరేటర్ అశోక్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా రవికుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా ఎం.రవికు మార్‌ను నియమిస్తూ వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ ఉత్త ర్వులు జారీ చేశారు. గతంలో ఇన్‌స్పెక్టర్ గా పనిచేసిన రావుల నరేందర్ ఓ భూ వివాదంలో కేసులో సస్పెన్షన్‌కు గురికాగా ఆయన స్థానంలో ఎం.రవికుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం రవికుమార్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో కోట్ల విలువైన భూములు ఉండడంతో ఇటు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, భూకబ్జాదారులు సామాన్యులు, అమాయకులే టార్గె ట్‌గా ఇక్కడ దందా కొనసాగుతోంది. అయితే కబ్జాదారులపై ఉక్కుపాదం మోపేం దుకు నగర పోలీసు కమిషనర్ డేగ కండ్లతో నిఘాను ఉధృతంచేసి తన గూడాచార విభాగంతో సమాచారాన్ని సేకరించి అమాయకులకు అన్యాయం చేస్తూ కబ్జా దారులకు, రౌడీలకు, ప్రజాప్రతినిదులకు వత్తాసు పలుకుతున్న పోలీసు ఉన్నతా ధికారులపై సస్పెన్షన్ వేటు వేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న నగర పోలీసుకమిషనర్ పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అయితే కొంతమంది పోలీసు బాసులు అవేమిపట్టనట్లుగా వ్యవహరిస్తూ తమ పద్ధతిని మార్చుకోకుండా అధికారపార్టీ ప్రజాప్రతి నిధుల అడుగులకు మడుగులొత్తుతూ వ్యవహరిస్తున్న తీరుపై ఒకింత ప్రజల్లో అసహనం వ్యక్తమ వుతోంది. ఇక నగర పోలీసుకమిషనర్ అటువంటి పోలీసు బా సులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

మహిళ సంక్షేమంలో వరంగల్ తూర్పు ముందు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మహిళల సంక్షేమ మహోజ్వల పరిస్థితి కొనసాగు తున్నదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉర్సు గుట్టవద్ద గల ఆకుతోట ఫంక్షన్ హాల్ లో మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి తో కలిసి వేదికను పంచుకున్న ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 1,20,000కు పైగా మహిళలుండగా, వారిలో దాదాపు 90 వేల మంది వరకు స్వయం సహాయక గ్రూపుల్లో కొనసాగుతూ అభివద్ధి దిశగా పయనిస్తున్నారని చెప్పారు. గతంలో కేవలం స్వయం సహాయక సంఘాల్లో 8,742 మంది మాత్రమే ఉండగా, ఇప్పుడు 8,934 గ్రూపుల్లో 89,340 మంది వరకు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక గ్రూపులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నట్లు చెప్పారు. గతంలో 3,643 మంది మహిళలు వీధి వ్యాపారంలో కొనసాగుతుండగా, ఇప్పుడు ఆ సంఖ్య 39,829కి చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, ఆర్డీవో మహేందర్ జీ, డీడబ్ల్యువో శారద, మెప్మా పీడీ రేణుక, డిప్యూటీ ఎస్‌వో ఇందిర, సీడబ్ల్యుసీ చైర్ పర్సన్ వసుధ, సీడీపీవో విశ్వజ, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, కావేటి కవిత రాజు యాదవ్, బోగి సువర్ణ, బస్వరాజు శిరీష, గుండు చందన, ముస్కమల్ల అరుణ, పోశాల పద్మ, ఓని స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గౌడసంఘం వరంగల్ జిల్లా అధ్యక్షునిగా కెక్కర్ల నాగయ్యగౌడ్

నవతెలంగాణ-నెక్కొండ

సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నెక్కొండ పట్టణానికి చెందిన కెక్కర్ల నాగయ్యగౌడ్‌ని నియమించినట్టు రాష్ట సహాయ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యడ ప్రశాంత్ గౌడ్‌లు తెలిపారు. రాష్టవ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే.వీరస్వామిగౌడ్ ఆదేశానుసారం గౌడ సంఘం నాయకుల సమక్షంలో నాగయ్యగౌడ్ కి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి కెక్కర్ల శ్రీనివాస్‌గౌడ్, గడ్డం ఆనందంగౌడ్, పల్లం రాజేందర్ గౌడ్, కెక్కర్ల యాకయ్య గౌడ్, అంబాల రాంగోపాల్ గౌడ్, పులి ప్రసాద్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కెక్కర్ల ధర్మయ్య గౌడ్, దొమ్మటి యాదగిరిగౌడ్, కొంకాల కుమార్‌గౌడ్, బత్తిని మధుగౌడ్, పులి రమేష్ గౌడ్, గాడిపెల్లి రాజుగౌడ్, కృష్ణగౌడ్, కారింగుల సురేష్ గౌడ్, పల్లం పూర్ణచందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలికట్టే శ్రీనివాస్‌గౌడ్, నెక్కొండ గౌడ సోదరులు పలు మండలాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికైన నాగయ్యగౌడ్ మాట్లాడుతు రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశానుసారం జిల్లా లోని సంఘము నాయకులని కలుపుకొని గౌడ సోదరులను ఐక్యం చేసి గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి కషిచేస్తానని అన్నారు.జిల్లాలోని అన్నీమండలాల్లో సంఘాన్ని బలోపేతం చేసి పాపన్న పోరు వారసునిగా ముందుకు కదులుతానని అన్నారు.తన నియామకానికి కషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

కన్నుల పండువగా శ్రీ అభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నరసింహుల పల్లి గ్రామంలో శ్రీ గణేష్, శివపంచాయతన, శ్రీ అభయాంజనేయ, వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య, నవగ్రహ, నాగేంద్రస్వామి, గ్రామ దేవత ప్రతిష్ఠమహోత్సవాలు మంగళవారం రెండోరోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ ఉత్సవాలను ఉదయమర్రి కష్ణమూర్తి శర్మ, గ్రామ పురోహితులు గూడా వాసుదేవ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆయన శిష్య బందం వేద మంత్రోచ్చారణల మధ్య సామూహిక హోమాలు, ఫల పుష్పాదివాసములు, దాన్యాధివాసం, కుంకుమపూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం ఉదయం ఏడు గంటల 20నిమిషాలకు దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త చకిలం విజయలక్ష్మి రవీందర్, సర్పంచ్ త్రిపురాల లక్ష్మి, ఉప సర్పంచ్ గోనె నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ చేల్ల లక్ష్మణరావు, వైస్ చైర్మన్ పెంతల నరేందర్, కమిటీ సభ్యులు మల్లయ్య రాజు, నాగరాజు, కష్ణ, శ్రీను, రవి, రాజేందర్ పాల్గొన్నారు.

ఈ ఉత్సవాలలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొనగా పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ దేవత, అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నా రు. ఆమె వెంట జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు గడ్డం రమేష్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు తాటికొండ రవికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నాయకులు పాషా, సుమన్, రమణారెడ్డి, స్వరూప సంజీవరావు, రాఘవేంద్ర శర్మ, స్రవంతి, రవి, శీను, నాగరాజు, రాకేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన నిమ్మల సమ్మక్క, మిద్దపాక సునీత, శాయంపేటలో గోరంట్ల కిరణ్, మైలారంలో అరికిళ్ల హరీష్ వివిధ కారణాలతో ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను మంగళవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట నాయకులు రాయరాకుల మొగిలి, గడ్డం రమేష్, తాటికొండ మౌనిక రవికిరణ్, నరహరిశెట్టి రామకష్ణ, సురేష్, దేవరాజ్, విద్యాసాగర్, నాగరాజు, స్వరూప, సంజీవరావు, సుమన్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

గీత కార్మికులను విస్మరించిన ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలలో గీత కార్మికులను పూర్తిగా విస్మరించిందని పెద్దకొడపాక గీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షుడు తడక శ్రీనివాస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని పెద్దకోడపాకలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రూ. లక్ష బీసీ కార్పొరేషన్ రుణాలను అందిస్తుండగా, అందులో 15 కులాలను మాత్రమే చేర్చడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి గీత కార్మికులు కనిపించడం లేదా అని మండిపడ్డారు. మరణించిన గీతా కార్మికులకు గీతా బంధు ఇస్తున్నారని, బతికున్న కార్మికులకు బీసీ కార్పొరేషన్ రుణాలు అందించి జీవనోపాధి కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న గీత కార్మికులకు బిసి కార్పొరేషన్ రుణాలు అందించి కులవత్తులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి తడక కుమారస్వామి, గీతా కార్మికులు ఐలు రామన్న, రఘుపతి, సురేందర్, గోడిశాల రాజేందర్ పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన యువరైతు పరకాల రాజు కొన్ని రోజుల క్రితం వడదెబ్బతో మృతి చెందగా 10వ తరగతి బ్యాచ్ మిత్రులు మంగళవారం మిత్రుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని ఇద్దరు కుమారులకు రూ.8వేలు అందజేశారు. అనంతరం గుర్రం బిక్షపతి మాట్లాడుతూ అన్ని బంధాలకన్నా స్నేహబంధం గొప్పదని మతుని కుటుంబ సభ్యులకు ధైర్యం నింపి ఎల్లప్పుడు మేము తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కే విజేందర్, అనిల్ కుమార్, శ్యామ్, సిహెచ్ రాజు మహేందర్, అన్వర్, అంకుష్, రజక్, మల్లయ్య ,లింగస్వామి, రవి ప్రసాద్, విప్లవ గౌడ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని రైతులకు ఖరీఫ్ సీజన్‌కి సరిపడా ఎరువులు దిగుమతి చేసుకొని రైతులకు అందుబాటులో ఉంచామని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నాలుగు సెంటర్లకు ఖానాపురం, బుధరావుపేట, ధర్మరావుపేట, అశోక్ నగర్ గ్రామాల్లో ఎరువుల బస్తాలు నిల్వ ఉంచామని తెలిపారు. అవసరమున్న రైతులు ముందస్తుగా ఎరువులు తీసుకొని నిలువ చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. చైర్మన్ వెంట సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకష్ణ, సొసైటీ సీఈఓ ఎల్లబోయిన ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ మెరుగు రాజు, వినయ్ ఉన్నారు.

బీసీబంధు అన్ని కులాలకు వర్తింప చేయాలి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధును అన్ని కులాలకు వర్తింపచేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో పరకాల, నడికూడ మండలాల బిజెపి నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రవేశపెట్టిన బీసీ బంధును ప్రతి బీసీ కులానికి అందజేయాలని డిమాండ్ చేశారు. బీసీబందులో ముదిరాజ్, పద్మశాలి, గొల్ల కురుమ, గౌడ్స్, మున్నూరుకాపు కులాల జాబితా లేకపోవడం విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బంధును ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవడానికి ఈ నెల 30 వరకు గడువు పెంచాలన్నారు . ఈనెల 9న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన అనుకూల వర్గమైన బీసీ నాయకులకు బిసి బంధు చెక్కులను పంపిణీ చేయడంలో అంతర్యమేమిటో చెప్పాలన్నారు. పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడం జాప్యం చేస్తున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుబారా చేస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాలకు కేటాయించిన ధనాన్ని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెట్టేస్తే ప్రభుత్వ పోలీస్ ఉద్యోగాల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు అవకాశం ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లిస్తే కళాశాల నుండి సర్టిఫికెట్లు తీసుకొని ఉద్యోగ వెరిఫికేషన్‌లో నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి, నాయకులు డాక్టర్ సంతోష్ కుమార్ , మార్క భిక్షపతి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మన ఊరు మనబడి పనులను సరిత గతిన పూర్తి చేయించాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ కోరారు మండల కేంద్రం భీమదేవరపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు మంగళవారం పరిశీలించారు పనులు ఆలస్యంగా జరుగుతుండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడవలసి వస్తున్నదన్నారు కలెక్టర్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తయ్యేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు సంపత్ రాజు నవీన్ పాల్గొన్నారు.

మృత దేహానికి నివాళులు అర్పించిన సుబాష్



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని చీటూరు గ్రామంలో వార్డ్ సభ్యులు మబ్బు కుమార్- రేఖ తండ్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆకుటుంబాన్ని గ్రామ సర్పంచ్ ఐల మల్లేశం మంగళవారం పరామర్శించారు. కుటుంబానికి రూపాయలు 5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బర్ల గణేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి బండారి ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు నకీర్త మల్లయ్య, వార్డ్ సభ్యులు ఐలేని మల్లారెడ్డి, పసుల శ్రీను, పసుల కృష్ణ, నోముల యాదగిరి, పసుల ఐలయ్య, బిక్షపతి,చిలుపురం రవి, మల్యాపురం హరీష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఐలయ్య పరామర్శ



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పోచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు మద్దెల శ్రీనివాస్ తండ్రి మద్దెల సోమయ్య(75) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం దశదిన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య హాజరై, సోమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు బానోత్ వెంకన్న, పోచారం పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్న, నాయకులు నునావత్ బాలు నాయక్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, బొల్లు ఉషయ్య, కూకట్ల యాకన్న, కేశబోయిన సుభాష్ చంద్రబోస్, కూకట్ల వెంకన్న ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మనో ధైర్యాలను నింపాలనే ఉద్దేశంతో తమ వంతు కృషి చేయాలనే ఉద్దేశంతో విద్యార్థులను సన్మానిస్తున్నట్లు రిలయన్స్ ట్రేండ్స్ సంస్థ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ దండు దయాకర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి బ్రాంచ్‌లో బచ్చన్నపేట మండలంలో తెలంగాణ ఆదర్శ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో 2023 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పదవ తరగతి, మొదటి రెండవ సంవత్సరంలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మున్ముందు ఉత్తమ ఫలితాలను సాధిస్తారని ఉద్దేశంతో సన్మానం చేస్తు న్నామని తెలిపారు.ఈసంవత్సరం ఇప్పటివరకు చేర్యాల ప్రాంతంలోని చుట్టుపక్కల గ్రామాల పాఠశాలల కళాశాలలో చదువుతున్న పేపర్లుగా నిలిచిన 30 మందిని సన్మానించినట్లు తెలిపారు. సన్మానం పొందిన వారిలో సందెల మేఘన ఎంపీసీ సెకండ్ ఇయర్ ఫస్ట్ ర్యాంకు, కే.అమూల్య బైపిసి ఫస్ట్ ర్యాంక్, బి.సౌన్య సీఈసీ ఫస్ట్, వి.దివ్య ఎంపీసీ ఫస్టియర్ ఫస్ట్, బి. అఖిల బైపిసి ఫస్ట్ ఇయర్ ఫస్ట్, ఈ. దీక్షిత సిసి ఫస్టియర్ ఫస్ట్, బి.ప్రియా పదవ తరగతి ఫస్ట్, బి.కీర్తన 10వ తరగతి సెకండ్లకు సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యుడు స్వర్గం నర్సింలు, బ్రాంచ్ సిబ్బంది మధు, రాజేష్, ప్రశాంత్, సంధ్య, శిరీష, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలానికి నూతనంగా వచ్చినటువంటి తహసిల్దార్ గంగా భవానిని బిజెపి మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి ఆధ్వర్యంలో మరియాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, నాయకులు రవి చారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-నర్సింహులపేట

ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సింహులపేట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కాలసాని దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సింహులపేట మండలంలోని పిచ్చిరాం తండాలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయాన్ని తిర్మతండా,పిచ్చిరాం తాండవాసులు నిర్మించుకున్నారు.అమ్మ వారి ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. నిర్మాణానికి తన వంతు సాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఛైర్మన్ బొల్లం రమేష్,బీఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,తండా వార్డు సభ్యుడు శంకర్,మాజీ ఉప సర్పంచ్ సూక్యా, రమేష్, సంజీవ, రాము,కిషన్,శ్రీను తదితరులు ఉన్నారు.

జనసేన నియోజక వర్గ ఇంచార్జీగా గాదె పృథ్వీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనసేన నియోజక వర్గ ఇంచార్జీగా మండలంలోని థానేధార్‌పల్లి గ్రామవాసి గాదె పృథ్వీని నియమించినట్లు ఆపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు పృథ్వీ తెలిపారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో ఆపార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో తాను పాల్గొన్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అంతటా జనసేన పార్టీ పోటీలో ఉంటుందని అధినేత స్పష్టం చేశారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉండాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యంగా యువతను చైతన్యవంతం చేసేలా కార్యక్రమాలు చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, జనసేన పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. పృధ్వీ నియామకం పట్ల జనసైనికులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు మద్యం విక్రయాలు

ఎక్సైజ్ అధికారుల అండదండలతో నడుస్తుందనే ఆరోపణ - పగలు రాత్రనక యథేచ్ఛగా సాగుతున్న బిజినెస్ - బెల్టు షాపులను నియంత్రించాలని ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన వైన్స్‌లలో దొరకని మద్యం బెల్ట్ దుకాణాల్లో ఎలా లభ్యమవుతోందని విమర్శలువెల్లువెత్తుతున్నాయి.బచ్చన్నపేట మండలంలోని మూడు వైన్‌షాపులకు గాను రెండు దుకాణాలను ఒకే వర్గానికి చెందిన గుత్తిదారులకు లభించడంతో మూడవ షాపును కూడా దక్కించుకోవడానికి లైసెన్స్ పొందిన వ్యక్తి ద్వారా అధిక మొత్తంలో చెల్లించి ఈ గుత్తేదారి వర్గానికి చెందిన యజమానులు చేజిక్కించుకొని ఏడాదిన్నర కాలం నుండి తమకు ఇష్టం వచ్చిన మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ తమ జేబులను నింపుకుంటున్నారని ఇక్కడి ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. బెల్టు షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. బచ్చన్నపేట మండలంలో బెల్టుదందా జోరుగా కొనసాగుతోంది. పలు గ్రామాల్లో బెల్టు షాప్‌లు పర్మిట్ రూమ్‌లను తలపిస్తున్నాయి. బెల్ట్ షాపులు విచ్చల విడిగా ఏర్పాటు చేయడంతో మందుబాబులు రాత్రి పగలు తేడా లేకుండా మద్యం తాగుతూ అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతినెలా ముడుపులు అందడంతో ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపు దుకాణాల పై దృష్టి సారించడం లేదని స్పష్టమవుతోంది. బచ్చన్నపేట మండల కేంద్రంలోని మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కావాల్సిన బ్రాండ్ కోరితే లేదని దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారు. మండల కేంద్రంలో మద్యం సిండికేట్ వ్యాపారుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది.ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించి సిండికేట్‌గా ఏర్పడి మద్యం ప్రియుల జేబులు కొల్లగొడుతున్న సిండికేట్ మద్యం షాపు యజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకొని, మద్యం షాపులను సీజ్ చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అధికారులకు 'మామూలే'నా..?

మండల కేంద్రంలో సిండికేట్ దందాయథేశ్చగా కొనసాగుతున్నా ఆ వైపు ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదంటే పలు అనుమానాలకు తావిస్తోంది. ఎన్ని ఫిర్యాదులు అందిన, ఒక్కసారి కూడా తనిఖీలు చేసిన సందర్భాలు లేవు. మద్యం దుకాణాల్లో కొనుగోలు, అమ్మకాలు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుస్తున్నాయా లేదా అనే తనిఖీలు చేసే నాధుడే కరువైయ్యారు. గ్రామాల్లో గల్లికో బెల్ట్‌దుకాణం..ముందు కిరాణం,హెూటళ్లు... వెనుక ఇంకేముంది బెల్ట్ దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. మా నుండి మామూళ్లు ముడుతున్నాయి.మమ్మల్ని ఎవరు ఎం చేయలేరని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చీకటి పడితేచాలు జాతర వాతావరణంను తలపిస్తున్నాయి బెల్ట్ దుకాణాలు.

కేఎఫ్ బీర్ల పై మద్యం ప్రియుల వార్...

మద్యం ప్రియులు కే ఎఫ్ లైట్ బీర్ పై ఆసక్తి చూపుతుంటారు. బెల్ట్ దుకాణాల్లో ఉన్న కేఎఫ్ బీర్లు వైన్స్‌లో ఎందుకు ఉండవని ప్రశిస్తే మాకు తెల్వాదు అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో వైన్స్‌కి వెళ్లి వారికి కావాల్సిన బ్రాండ్ కోరితే లేదు అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిచయాలను బట్టి మద్యం వ్యాపారం నడిపి స్తున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపుల్లో ప్రతి క్వార్టర్‌కు రూ.30 నుంచి 40వరకు ఒక్కో బీరుసీసా మీద రూ. 20నుంచి 50 వరకు ఎంత దొరికితే అంత దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో చీఫ్ లిక్కర్ బాగా పెరిగాయి. వాటిల్లో కూడ కల్తీ మద్యం కలుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు.

పేరుకే కిరాణం.. అమ్మేది మద్యం...

అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లు నిర్వహిస్తు లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. రాత్రి అయితే అక్కడ పండగ వాతావరణం కనబడుతూ చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో లోపలికి వెళ్తే కిరాణా దుకాణాల్లో, సొంత ఇళ్లలో పెద్ద పెద్ద ఫ్రిడ్జిలు పెట్టుకొని మరి మద్యాన్ని విక్రయిస్తూ ఉండడం చాలా ఉన్నాయి. మద్యం మత్తులో అక్కడే ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కిరాణా దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ జనల దగ్గర నుండి బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. బచ్చన్నపేట మండలంలో ఇంచుమించు ప్రతి గ్రామంలో బెల్టు దుకాణాలు వెలసి ఊరంతా ఏరులై పారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

బెల్టు షాపులను నియంత్రించాలి : పైసా రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్



మా గ్రామంలో ఐదు నుంచి పది బెల్టు షాపులు ఉన్నాయి.ఇష్టారాజ్యంగా బెల్టు షాపులను నిర్వహిస్తూ అడ్డు కోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.అనేక మంది మద్యానికి బానిస అవుతున్నారు. బెల్టుషాపులు ఇళ్ల మధ్యలో ఉండడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా దాడులు నిర్వహించి బెల్టు షాపుల నిర్వహణను అడ్డుకొని బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఎక్సైజ్ అధికారుల జాడే లేదు : సీఐటీయూ మండల కన్వీనర్ రాజు



మండలంలో నిర్వహిస్తున్న వైన్ షాపుల పై ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువైందని దీనితో ఇక్కడి షాప్‌లో యజమానులు విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు.

స్టాకును పరిశీలిస్తాం : ఎక్సైజ్ సీఐ ప్రభావతి



మండలంలో ఉన్న వైన్ షాపులు స్టాక్ ఏ మేరకు ఉన్నదో అని పరిశీలన చేస్తామని ఏమైనా కృత్రిమ కొరత చూపెట్టినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

నాగారంలో ప్రగతి నివేదన యాత్ర



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే డా.రాజయ్య ప్రజలకు నివేదించి వివరించారు. మంగళవారం మండలం, నాగారం ,మంథోని గూడెం, కళ్లెం, మాణిక్యాపురం, ఎనబావి, సిరిపురం, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజయ్య నాగారం గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి గ్రామంలోని వాడలలో పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నివేదించడం జరిగినది. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా పేద ప్రజలకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులకు అందజేస్తున్నారని ఎమ్మెల రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్, సత్యానారాయణ, శ్వేత, చిన్నయాదమ్మ, ఈరమ్మ ,మర్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, ఆంజనేయులు, గంగధర్, విష్ణు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కవితకు అభినందన



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా మంగళ వారం నియోజక వర్గ కేంద్రంలో జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా రఘునాథ పల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న బి. కవితను ఎమ్మెల్యే రాజయ్య, ఏసీపి రఘుచందర్ జ్ఞాపికతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె. క్రిష్ణవేణి, సీడీపీఓ ఫ్లోరెన్స్, మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ లావణ్యకు మంత్రి సత్కారం



నవతెలంగాణ-పెద్దవంగర

విధి నిర్వహణలో పెద్దవంగర మహిళా కానిస్టేబల్ జిలుకర లావణ్య ఉత్తమ సేవలందించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా మంగళ వారం మెమొంటో, ప్రశంస పత్రం అందుకున్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను మంత్రి సన్మానించారు. తొర్రూరు సర్కిల్ పరిధిలో పోలీస్ శాఖ నుండి లావణ్య సేవలను గుర్తించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా సత్కారం పొందడం గర్వంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో బాధితులకు విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందడంలో సహకరించిన సీఐ సత్యనారాయణ, ఎస్సై పిల్లల రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేయూత

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం లోని కనుకునూర్ గ్రామానికి చెందిన కాక రాజేందర్ తండ్రి కాక చిన్నన్న ఇటీవల మతి చెందగా మంగళవారం మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా కష్టసుఖాల్లో కూడా అండగా ఉండి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని వారి కుటుంబానికి ధీమా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ వంశి, కనుకునూర్ ఎంపీటీసీ తోలేం వెంకటేష్, మాజీ సర్పంచ్ అత్కురి పోచయ్య,, గ్రామ శాఖ అధ్యక్షుడు మారబోయిన లక్ష్మణ్,,గ్రామ యూత్ ప్రెసిడెంట్ చిడం రవీందర్, రేగా స్టీఫెన్ విజయ్ కుమార్, యువజననాయకులు పులిసేరాజు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
బుధవారం 14 జూన్ 2023

లలిత సహస్రనామ పారాయణం కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాలేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ వారి ఆదేశాల మేరకు మంగళవారం శ్రీ పార్వతి దేవి అమ్మవారి ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం మహిలలచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు, భక్తులు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులకు డబుల్ ఇండ్లు కేటాయించాలి

రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయ కులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ తక్షణమే కేటాయించాలని రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో 18నుండి 27 వరకు రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ములుగు జిల్లా సమావేశం ఏటూరునాగారంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు క్రమబద్ధీకరణ చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ జీవోల్లో ఉన్న అస్పష్ట నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాతోపాటు ఇంటి నెంబరు, కరెంటు మీటరు, వాటర్ కనెక్షన్లు, నిర్మాణంతో పాటు, గహ లక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తీగల ఆగి రెడ్డి, యాకుబ్, వ్యవసాయ కార్మికసంఘ జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను, పొదిల్ల చిట్టిబాబు, డివైఎఫ్ఐ నాయకులు రత్నం ప్రవీణ్, బొచ్చు సంజీవ, చిన్నా, రవి, కష్ణ బాబు, రాంబాబు, హర్ష వర్ధన్, మురళి, రమేష్,మహిళా సంఘం జిల్లా నాయకురాలు మంచాల కవిత, గిరిజన సంఘం నాయకులు గొంది రాజేష్, తోలేం కష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలను కూల్చడాన్ని ఖండించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

మహబూబాబాద్ లో పేదలు వేసిన గుడిసెలను కూల్చడాన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అర్హులైన వారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఇవ్వకపోగా మహబూబాబాద్ లో ప్రభుత్వ స్థలంలో పేదలు వేసిన గుడిసెల్ని పోలీసులు బలవంతంగా కూల్చివేయడాన్ని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం జూలైలో పేదలందరికీ గహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టిస్తామనీ, స్థలం లేని వారికి ఇంటి స్థలం కూడా ఇస్తానని పేర్కొంటూ జీవో నెంబర్ 58 ప్రకారం పేదలు వేసుకున్న ఇంటి స్థలాలకు పట్టాలిస్తామని చెప్తుతూనే, పేదలు వేసుకున్న గుడిసెల్ని కూలగొట్టడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. వెంటనే గుడిసెలు వేసుకున్న అర్హులైన వారందరినీ గుర్తించి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఉమామహేశ్వరి



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కొమ్మరాజు ఉమామహేశ్వరి ఎంపికయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా ఉమామహేశ్వరి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన పార్టీ అధినాయకత్వానికి సర్వదా రుణపడి ఉంటానని అన్నారు. కష్టపడి పనిచేసి పార్టీ అభివద్ధికి కషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి మహబూబాబాద్ పార్లమెంటు పార్టీ స్థాయి నాయకులు కొండపల్లి రామచంద్రరావు కి తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కి టిడిపి తెలంగాణ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి యానాల అనంత రెడ్డికి ములుగు నియోజకవర్గ ఇన్చార్జి ఏర్ల వెంకన్నకు మహబూబాబాద్ పార్లమెంటు సమన్వయ కమిటీ సభ్యులు నర్ర శివాజీని ఎంపిక సందర్భంగా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


ఘనంగా తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర అవతరణ ప్రశాబ్ది ఉత్సవాలలో భాగంగా ములుగు మైనారిటీ బాలికల పాఠశాలలో సంక్షేమ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర అవతరణ ఉద్యమంలో చురుకుగాపాల్గొని ప్రాణా లర్పించిన మహనీయులను మహిళా మననులను స్మరించుకున్నారు. పాఠశా లలోని ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను, బోధ నేతల సిబ్బందిని శాలువా లతో సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి శైలజ మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను అవమానపరిచిన సీఎం కేసీఆర్

తెలంగాణ ముదిరాజ్ మహాసభ



నవతెలంగాణ -తాడ్వాయి

సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ముదిరాజులను అవమానపరిచి, చిన్నచూపు చూస్తున్నాడని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విలేకర్లతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా ప్రభుత్వం ముదిరాజ్ కులాన్ని అవమానించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన రూ. లక్ష ఆర్థిక సాయం అందజేసే జాబితాలో ముదిరాజ్ కులాన్ని పొందపర్చకపోవ డంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ముదిరాజ్ లు బీసీ కులాల్లో లేరా.. ? ముదిరాజులకు కుల వత్తి లేదా అని ప్రశ్నించారు. వత్తిదా రులకే ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం స్వాగతనీయమని, అందులో ముదిరాజ్లను విస్మరించడం ఎంత వరకు సబబని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అధిక ఓటింగ్ శాతాన్ని కలిగి ఉన్న ముదిరా జ్లను బీసీ సంక్షేమ శాఖ ఎందుకు పరిగణలోనికి తీసుకోలేదో సమాధానం చెప్పాలని అన్నారు. రూ. లక్షసాయం అందించేకులాల జాబితాలో వెంటనే ముదిరాజ్ కులాన్ని కూడా చేర్చి ఉత్తర్వులు జారీ చేయాలనీ, వెంటనే సవరింపు ఉత్తర్వులు జారీచేయకుంటే, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేప డుతామని హెచ్చరించారు. గ్రామాల్లో ముదిరాజ్లకు కనీసం చేపల వేటకు వెళ్లడానికి కావాల్సిన పరికరాలు కూడా కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారని, ఇది ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. ముదిరాజ్ లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కావాలనే జాబితా లో చేర్చలేదని విమర్శిం చారు. ఏ స్థాయిల తప్పిదం జరిగిందో సమీక్షించి వెంటనే ముదిరాజ్లకు కూడా రూ. లక్ష ఆర్థిక సాయం అందించేలా నిబంధనలు రూపొందించాలని అన్నారు.

ఇసుక లారీలతో... పొంచి ఉన్న ప్రమాదాలు !

నవ తెలంగాణ-గోవిందరావుపేట



లారీలను ఆపకుండా చేయాలని కోరుతున్న ప్రజలు మండలంలోని పసర గ్రామంలో 163వ జాతీయ రహదారిపై సాయంత్రం వేళ కిలోమీటర్ల కొద్ది ఇసుక లారీలు నిలిపి ఉంచడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రధానంగా సినిమా హాలు మొదలు కొని ఒకటి నుండి రెండు కిలోమీటర్ల బారు ప్రతిరోజు సా యంత్రం ఇసుక లారీలను నిలుపుతూ డ్రైవర్లు వంటలు చేసుకుంటూ భోజనాలకు వెళుతూ గంటల తరబడి లారీలను ఉంచుతున్నారు. ఈ రెండు కిలోమీటర్ల దూరంలో ఆ సైడ్ లో ఉన్న వీధుల జనం ఇబ్బంది పడుతున్నారు. కొం దరు డ్రైవర్లు బజారు ఎదురుగానే ఉంచడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటు న్నారు. దూరంలో ఆపిన లారీ డ్రైవర్లు నడుచుకుంటా థియేటర్ వద్దకు వెళ్లి సమపంలో ఉన్న హోటల్లో భోజనాలు టిఫిన్లు చేయడం మరికొందరు ఏకంగా మద్యం దుకాణాలకు వెళ్లి మద్యం సేవించి పురసతిగా వచ్చి లారీలు తీస్తారు. ఈ గంటల తరబడి కాలంలో పక్క బజార్లలో ఉండే జనం ద్విచక్ర వాహనాలు కార్లు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడ మే కాకుండా ప్రధాన రహదారికి వచ్చేముందు ఏమి కనపడ కపోవడం వల్ల తరచూ ప్రమాదాలకు తావిస్తుందని అంటు న్నారు. సాయంత్రం వేళ లారీలను నిలుపుదల చేయకుండా పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక పసర పోలీస్ స్టేషన్లో కూడా పలుమార్లు పోలీసులకు చెప్పడం జరిగింది. ఒకటి రెండుసార్లు పోలీసులు వచ్చి క్లియర్ చేసినప్పటికిని మరుసటి రోజు మళ్లీ లారీల క్యూ లైన్ దర్శనమిస్తుంది. కొద్ది రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం వేళ ఒకరు లేక ఇద్దరు కానిస్టేబుల్ లారీలను నిలుపుదల చేయకుండా ప్రయత్నిస్తే తర్వాత ఈ సమస్య తలెత్తదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల ప్రమాదాలు కూడా నివారించబడతాయని అంటున్నారు.



అనేక సమస్యలు తలెత్తుతున్నాయి

సాయంత్రం వేళ లారీలను నిలిపివేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వీధులకు అడ్డంగా లారీలు నిలపడం వల్ల ద్విచక్ర వాహనాలు కార్లు బయటకు రాకుండా లోనకు వెళ్లకుండా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవర్లు లారీలను నిలిపివేసి గంటల తరబడి బయటకు పోయి రావడం లారీ తీయాలని ముత్తుకున్న పట్టించుకునే వారే ఉండరు. ఊరి బయట ఉన్న హోటల్ల వద్ద లారీలు నిలిపితే ఎలాంటి సమస్య ఉండదు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం స్పందించి సమస్య పరిష్కారానికి కషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏలేటి రాజు పసర గ్రామస్తుడు.

నేడు వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహణ

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జూన్ 14న (నేడు) వైద్య ఆరోగ్య దినోత్సవం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 14న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య దినోత్సవం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు, ఉదయం 8.30 గంటలకు మాతా, శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ , అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి ఉదయం 9 గంటలకు గిరిజన సంక్షేమ భవన్ లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామ సభలు ఆమోదం

నవతెలంగాణ-వాజేడు

ఇసుక క్వారీల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ఖనిజా అభివద్ధి శాఖ వాజేడు మండలంలో ప్రతిపాదిత పెద్ద గొల్లగూడెం 4 లక్షల క్యూబిక్ మీటర్లు,భీమవరం, (భువనపల్లి) 2,40లక్షల క్యూబిక్ మీటర్ల గ్రామాలలో ఇసుక క్వారీల నిర్వహణకు ములుగు అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)వైవి గణేష్,తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సుమిత వరంగల్ వారి ఆధ్వర్యంలో ఇసుక క్వారీల నిర్వహ ణకు పర్యావరణపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలు నిర్వహించారు. ఇసుక క్వారీల నిర్వహణకు ఆయా గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సర్వర్ పాషా,ఎంపీడీఓ విజయ, ఎస్సైలు అశోక్, హరీష్,ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ తెలిపారు. పాఠశాలల్లో చేరిన ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వ హించాలని ప్రభుత్వ ఆదేశాలిచ్చినందున ఆయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల బాగసవామ్యంతో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు. ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను సమీప ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అడ్మిషన్ చేయాలని ఆదేశించారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సునిల్‌రెడ్డి

నవతెలంగాణ -మహాముత్తారం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి ని నియామకం అయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చంద్రు పట్ల సునీల్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మంగళవారం నియమించడం జరిగింది. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్ రావ్, ప్రేమేంధర్ రెడ్డి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ రావుల రామ్ నాథ్ కి,జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ కి ,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యుగేందర్‌కు సునీల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి : తస్లీమా

నవతెలంగాణ - ములుగు

సమాజంలో దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు, ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు జంబోజు రాకేష్ అనే యువకుడి జన్మదిన వేడుకలను మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి తస్లీమా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతడితో కేక్ కట్ చేపించి, నూతన వస్త్రాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తస్లీమా మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొని ముందుకుసాగాలన్నారు, అంగవై కల్యం శరీరానికే కానీ మనసుకు కాదనే కతనిశ్చయం కలిగి మనోధైర్యంతో ముందుకుసాగాలని తస్లీమా అన్నారు, దివ్యాంగులకు ఎలాంటి సమస్య ఎదురైనా అక్కగా సోదరిగా తోడుంటానని తస్లీమా భరోసా ఇచ్చారు తన పుట్టిన రోజు చేసినందుకు గాను రాకేష్ తస్లీమాకు కతజ్ఞతలు తెలిపారు.

మహిళ అనేది భావితరానికి స్ఫూర్తి

జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

మహిళ అనేది భావితరానికి స్ఫూర్తి అని, ఆరోగ్యం బాగాగా ఉంటేనే గమ్యం చేరగలమని, మహిళల సంక్షేమం పై అమలవుతున్న పథకాలు చాలా బాగున్నాయని అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఏటూరు నాగారం లోని శ్రీనివాస బాను హాస్పటల్, బస్సు స్టాండ్ వద్ద గల శ్రీనివాస కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ సంకీర్త్, లకో ఆప్షన్ మెంబర్ వలియా బీ లతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అదనపు కలెక్టర్, ఏ ఎస్ పి, ప్రజా ప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలను జిల్లా అదనపు కలెక్టర్, ఏ ఎస్పీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళలకు జీవిత కాలంలో ప్రతి దశలో ప్రభుత్వం సహాయం అంది స్తుందని అన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం అమలులో దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పాలు, గుడ్డుతో పౌష్టికాహారం అందించడంతో పాటు, పుట్టిన పిల్లలు ఎదుగుదలకు బాలామతం ప్లస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లమహిళల పెళ్లి ఖర్చులు భరిస్తూ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్త హీనత తొలగించేందుకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అనే పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, 2 వేల విలువ చేసే న్యూట్రిషన్ కిట్లను ప్రతి గర్భిణీ స్త్రీకి రెండుసార్లు అందించడం జరుగుతుందని అన్నారు.ఆరోగ్య లక్ష్మి కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ తదితక అనేక పథకాలను అన్నారు. ఏఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ఆడపిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా షీ టీం బందాలను ఏర్పాటు చేసి , ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర నిఘా పెట్టిందని అన్నారు. కో ఆప్షన్ మెంబర్ వలియ బీ మహిళా మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయంలో అంగన్వాడి కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండేవి కాదని తెలిపారు. దేశంలోనే అంగన్వాడి కార్యకర్తలకు అత్యధిక జీతాలు చెల్లిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అనంతరం స్వశక్తి మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మహిళా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది మహిళా సంక్షేమ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ పథకాలపై వీడియో ప్రదర్శన చేపట్టారు. అనంతరం మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను పరిశీలించినారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది మహిళా సంక్షేమ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా బస్టాండ్ వద్ద ఐటిడిఎ పిఓ అంకిత్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు అంతటి విజయ, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డి డబ్ల్యుఓ ప్రేమలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎల్డియం రాజ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి,ఎంపీడీవోలు, ఎంపీఓలు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ,ఆర్ డి ఐకేపి నుండి మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలు, ఐసిపిఎస్, చైల్డ్ లైన్, సఖి సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

12 ఎకరాల్లోని జామాయిల్ దగ్ధం

నవతెలంగాణ-మంగపేట :



మండలంలోని గాంధీనగర్ నర్సింహాసాగర్ పంటపొలాల్లోని వరి కొయ్యకాలుకు నిప్పుపెట్టిన ఘటనలో మంటలు ఎగసిపడి గ్రామంలోని హమాళీ అడ్డా (బండెలదొడ్డి) సమీపంలో సుమారు 12 ఎకరాల్లోని జామాయిల్ పంట దగ్ధమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీనగర్ బొడ్రాయి సలేంద్ర వెంకన్న ఇంటి సమీపంలోని వరి పంట పొలాల్లోని వరి కొయ్యకాలుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఎండల తీవ్రతకు మంటలు ఎగసి పడడ్డాయి. మంటలు క్షణాల్లో సమీపంలోని హమాళీ అడ్డ వరకు వ్యాపించి రైతులు మండవ రామకష్ణ, ఆచంట మార్కండేయలకు చెందిన సుమారు 12 ఎకరాల్లోని జామాయిల్ పంటకు అంటుకున్నాయి. దంతో అప్రమ త్తమైన గ్రామస్తులు, యువకులు స్థానికంగా ఉన్న మోటార్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చి ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పునట్టుటందని గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు అనంతరం గ్రామానికి వచ్చిన ఫైర్ సిబ్బంది పూర్తి స్థాయిలో మంటలను ఆర్పి వేశారు. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఆర్ఐ కుమారస్వామి సందర్శించి రైతుల నుండి వివరాలు సేకరించారు.

వ్యక్తిని గాయపరిచిన కేసులో ఒకరికి సంవత్సరం జైలు శిక్ష

నవతెలంగాణ - ములుగు

వ్యక్తిని గాయపరిచిన కేసులో సిసి నెంబర్ 210/2014 క్రైమ్ నెంబర్ 153/2014 ఒకరికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ములుగు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి రామమోహన్ రెడ్డి మంగళవారం తీర్పును వెలువరించారు. ములుగు జిల్లా అబ్బాపురం గ్రామానికి చెందిన చిక్కుల రాజును ఇదే గ్రామానికి చెందిన చిక్కుల అశోక్ అనే వ్యక్తి 2014 సంవత్సరంలో వ్యక్తిగత దూషణలు చేస్తూ, కర్రతో గాయపరిచినాడు. చిక్కుల రాజు ములుగు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఫైల్ చేసినాడు. అతని తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పావని వాదనలు వినిపించారు. ములుగు ఎస్హెచ్ఓ కే పవన్ కుమార్ పర్యవేక్షించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఓంకార్ యాదవ్, ములుగు పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ అరుణ్ కోర్టుకు సరైన సాక్షాధారాలను సమర్పించినారు. వాదనలను విని నేరం రుజువైనట్లు గుర్తించిన జడ్జి రామమోహన్ రెడ్డి తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధించినారు.

జయప్రదం చేయాలి : జడ్పీటిసి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని జెడ్పీటిసి గొర్రె సాగర్ అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా నేడు చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో నిర్వహించనున్న వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

నవతెలంగాణ - మంగపేట

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహింహించారు. జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ,బి.ఆర్.ఎస్ పార్టీ మండల ముఖ్య సీనియర్ నాయకులు,మండల పార్టీ, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, మల్లూర్ దేవస్థాన చైర్మన్, డైరెక్టర్లు,,మండల అనుబంధ సంఘాల,గ్రామ పార్టీ అనుబంధ సంఘాల,మహిళా మండల గ్రామ పార్టీ నాయకురాలు,పి.ఎసి.ఎస్ డైరెక్టర్లు,ఆత్మ డైరెక్టర్లు, మండల రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్లు,గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అందరు పాల్గొన్నారు.

15 న పల్లెప్రగతి దినోత్సవం

నవతెలంగాణ-డెస్క్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 15న పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారి రవీంద్రనాథ్ మంగళవారం ప్రకట నలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పల్లె ప్రగతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 14న గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి ట్రాక్టర్, ట్రాలీ, సెగ్రిగేషన్ షెడ్ వైకుంఠధామం లాంటి వాటిని అలం కరించుట, గ్రామాల్లోని అన్ని వార్డులలో రంగురంగుల ముగ్గులు వేయడంతో పాటు ప్రతి ఇంటికి తోరణాలు కట్టే విధంగా ప్రోత్సహించుట. గ్రామాల్లోని అభివద్ధిపై ఫ్లెక్సీలు తయారు చేయడం చేసి ప్రధాన కూడలి వద్ద ఫ్లెక్స్ ప్రదర్శన ఉంటుందన్నారు. 15 న ప్రజా ప్రతినిధులకు అధికారులకు గ్రామ ప్రజలకు సమా చారం అందించి ఉదయం 8:30 నుండి 9 గంటల వరకు జాతీయ పతాకావిష్కరణ చేసి. పల్లె ప్రగతి ద్వారా వచ్చిన నిధుల వివరాలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా జరిగిన అభివద్ధి జాతీయస్థాయిలో సాధించిన అవార్డులతో ఫోటో ప్రదర్శన చేయడం జరుగుతుం దన్నారు. నాడు నేడు బ్రోచర్ తో పాటు ఆసరా పెన్షన్లు ఇతర అభివద్ధి కార్యక్రమాలను చదివి వినిపించడం చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి నాడు నేడు జీతల పెరుగుదల వివరములు రెండు జతల బట్టలతోపాటు సన్మాన కార్యక్రమం నిర్వహిం చాలని తెలిపారు. గ్రామసభ అనంతరం పల్లె ప్రకతి వనంలో సాపంగి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజా వాణి దరఖాస్తులు పెండింగ్లో పెట్టొద్దు

ములుగు అడిషనల్ కలెక్టర్

ఇసుక క్వారీల విషయమై పర్యావరణ అభిప్రాయం సేకరణ గ్రామ సభలకు హాజరై వాజేడు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, ప్రభుత్వం మంజూరు చేస్తున్న లక్ష రూపాయల లోన్ నిమిత్తం దరఖాస్తూదారులకు, కుల ఆదాయం ధ్రువీకరణ పత్రాలను త్వరితగిన అందజేయాలని ఆయన అన్నారు. ప్రజావాణి , కళ్యాణ లక్ష్మి దరఖాసు లు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.

దశాబ్ది ఉత్సవాల ముగింపునకు సిద్ధం అవుతున్న అమరవీరుల స్తూపం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో తెలంగాణ అమర వీరుల స్తూపం మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. భారాస మంథని నియోజకవర్గ బాధ్యులు పెద్దపల్లి జడ్పీ చైర్మెన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేశ్ ఆదేశాల మేరకు అమర వీరుల స్థూపం సుందరీకరణ, టైల్స్ అమర్చే పనులు చేస్తున్నామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ముగింపు రోజున అమరుల సంస్మరణ ఏర్పాట్ల కోసం స్థూపాన్ని సిద్ధం చేస్తున్నామని అన్నారు.

మహిళ కార్మికులకు కోడిగుడ్ల బిల్లులు అందించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు వండుతున్న మహిళ వంట కార్మికులకు పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని బారత యువజన సమాఖ్య (యువైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ మంగళవారం ఒకప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నవంబర్ నెల నుంచి మార్చి వరకు ఐదు నెలలుగా ప్రభుత్వం కోడిగుడ్ల బిల్లులు ఇవ్వకపోవడంతో మహిళ కార్మికులు నానా ఇబ్బందులకు గురువుతు న్నట్లుగా చెప్పారు. అప్పులు తెచ్చి విద్యార్థులకు ప్రయి వేటు కిరాణ దుకాణాల్లో కోడిగుడ్లు తెచ్చి పెడితే ప్రభు త్వం సకాలంలో బిల్లులు ఇవ్వకపోవడంతో కార్మికులు ఆందోళనకు గురివుతున్నట్లుగా తెలిపారు. ఇప్పటికైనా మహిళ వంట కార్మికులకు కోడిగుడ్ల బిల్లులు ఇవ్వకుంటే యువైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండలాల వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వైద్యశాఖ దశాబ్ది ఉత్సవాలకు మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆహ్వానం

నవతెలంగాణ -ములుగు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు ఆరోగ్య శాఖ నిర్వహించ తలపెట్టిన వైద్య ఆరోగ్య దినోత్సవంకు మంగళవారం గిరిజన, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ని మహబూ బాబాద్ లోని తన క్యాంప్ ఆఫీసులో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆహ్వాన పత్రం అందించి, ములుగు జిల్లాలో నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య దినోత్సవంకు రాగలరని విన్నవించారు.

ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు

నవ తెలంగాణ-మొగుళ్ళ పల్లి

నిర్లక్ష్యంగా వరి గడ్డిని కాలబెట్టి చుట్టుపక్కల రైతులకు నష్టం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇటీవలే పోతుగళ్ళు గ్రామానికి చెందిన ఎట్టెపు రాజు ,ఇస్సిపేట గ్రామానికి చెందిన కాశినేని అరుణ లు వ్యవసాయ పొలంలోని కోసిన వరి గడ్డిన నిర్లక్ష్యంగా కాలబెట్టడంతో చుట్టుప్రక్కల ఉన్న ఎట్టెపు భూమారావు పోతుగళ్ళు,గాజుల మొగిలి ఇస్సిపేట గ్రామాల రైతులకు చెందిన,చుట్టుప్రక్కల రైతుల వ్యవసాయ భూములోని కరెంటు పైపులు, మోటర్లు కాలిపోయి ఎక్కువ మొత్తంలో నష్టం జరిగిందని రైతులు భూమారావు మొగిలి ఫిర్యాదు చేశారు ఈమేరకు రాజు, అరుణలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. రైతులు ఎవరూ వారి వ్యవసాయ భూముల వద్ద వ్యర్థా లను తగులబెట్టకుండా భూమిలో కలిసే విధంగా తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వ్యర్థాలను తగుల బెట్టడం ద్వారా భూసారం కోల్పోవడంతో పాటు పక్క రైతులకు నష్టం వాటిల్లితుందని తెలిపారు. రైతులు ఎవరు వ్యవసాయ భూముల వద్ద నిర్లక్ష్యంగా వ్యవ వరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
బుధవారం 14 జూన్ 2023

ఏం చేశారని ఉత్సవాలు..?

నవతెలంగాణ-కేసముద్ర రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డిలు మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడంలో భాగంగా మహిళా సాదికారిక సమావేశం మహిళల కోసం ఏమి చేశారని నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అభయహస్తం పథకాన్ని అమలు చేసి దాని ద్వారా మహిళలకు పెన్షన్ కూడా ఇవ్వడం జరిగిందని, మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సొమ్ముతో పార్టీ ప్రచారం చేసుకుంటే అధికారులు పూర్తిస్థాయిలో వారి కొమ్ము కాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సింగిల్విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అ య్యూబ్ ఖాన్, పోలేపాక నాగరాజు, చిదురాల వసంతరావు, తోట సుధా కర్‌లు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపూర్

మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన భారాస నాయకులు మబ్బు కుమార్ తండ్రి మబ్బు ముత్తయ్య మంగళవారం మరణించారు. వారి పార్థివ దేహానికి జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భారాస నాయకులు గోదారి ఆంజనేయులు తల్లి బాలనర్సమ్మ మంగళవారం మరణించారు. వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటుగా నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బోల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దుసరి గణపతి, మార్కెట్ డైరెక్టర్ బుషిబ గంపల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, జిల్లా యువ నాయకులు వట్టిపల్లి సంపత్, గోపాలదాసు ఉపేందర్, కొత్తకొండ గంగాధర్, సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, గ్రామ శాఖ అధ్యక్షులు అయిళపురం రమేష్, నోముల వీరాస్వామి, నోముల సోమయ్య, నాయకులు ఎర్ర కుమార్, నకిర్త ఎల్లయ్య, ఎర్ర ఎల్లయ్య పసుల పరుశరములు, మల్కాపురం రవి, పసుల సురేష్ , ఎర్ర నవీన్, ఎర్ర మల్లయ్య , ఎర్ర నాగయ్య, ఎర్ర యాదయ్య, యకన్నా తదితరులు ఉన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దుచేసి... పారదర్శకంగా నిర్వహించాలి...



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లాలో ఐటిడిఏ పాఠశాలల్లో అక్రమ డిప్యూటేషన్లు రద్దుచేసి పారదర్శకంగా నిర్వహించాలని ఆట మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, టిడబ్ల్యూటియు నాయకులు ఐయిలబోయిన వీరయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే గిరిజన విద్యను బలోపేతం చేయడం కొరకు వివిధ పాఠశాలల్లో ఖాళీ కొరతను నివారించేందుకుగాను వివిధ పాఠశాలలో ఉన్నటువంటి సర్ ప్లస్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్పై పంపించాల్సి ఉన్నప్పటికీ ఆయా అధికారులు అక్రమంగా చేసిన లిస్టు రద్దుచేసి పారదర్శకంగా గిరిజన ఉపాధ్యాయులను సిఆర్టిలను నియమించాలని వివిధ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాతనే డిప్యూటేషన్ పై ఉపాద్యాయుల్ని నియమించాలని డిమాండ్ చేశారు. లేని యెడల కలెక్టర్కు ఫిర్యాదు చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆట జిల్లా నాయకులు రేగ పాపారావు, కొట్టం వీరస్వామి, గూడూరు మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, కొట్టెం రవీందర్, పూణేం సమ్మయ్య, దారం స్వామి, దారం శీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాల ఘనపురం

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దేహ ధృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నార. మంగళవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం- 2023 క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా, జనగామ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్ల ఉపేందర్ రెడ్డి సహకరంతో ప్రథమ బహుమతిగా పది వేలు, ద్వితీయ బహుమతిగా ఐదువేలు మొత్తంగా50,000 రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. కబడ్డీలో ప్రథమ బహుమతిగా పటేల్ గూడెం, ద్వితీయ లింగాలఘనపురం, ఖోఖోలో వనపర్తి, లింగాలఘనపురం, వాలిబాల్‌లో లింగాలఘనపురం, చీటూరు, గ్రామాల్లో టీమ్స్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, ఎంపిడివో మల్లిఖార్జున్, తహశీల్దార్ వినయలత, మండలాధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్ పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

నేల్లికుదురు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు కుమారుడు తక్కెళ్ళపల్లి దుష్యాంతు, నెల్లికుదురు మండల వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రేణుక, యాదవ సంఘము మండల అధ్యక్షుడు లింగమూర్తి,మీడియా ఇంచార్జ్ ఎడ్ల మహేష్, దర్శనం యుగేందర్, ఉడుత అనిల్, సాయి కుమార్, సురేష్,వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను నిలదీసిన... సిరిపురం గ్రామస్తులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ప్రజలకు చేరవేస్తూ ఎమ్మెల్యే రాజయ్య ప్రగతి నివేదిక యాత్ర పల్లె నిద్ర, రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం రాత్రి మండలంలోని సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ స్థులు ఎమ్మెల్యేను ప్రశ్నలుతో నిలదీస్తుండటంతో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నేను రాత్రికి ఇక్కడే ఉంటా ఉదయం ఉంటా తెలంగాణ, సిరిపురం గ్రామాభివృద్ధి పై చర్చించేందుకు దమ్ము ధైర్యం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి మాధవి కుమార్, ఎంపిడిఓ మల్లికార్జున్, బిఆర్ఎస్ నాయకులు సంపత్, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ నాగేం దర్ భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు ఉన్నారు.

మహిళా సంక్షేమానికి తెలంగాణ స్వర్ణ యుగం

రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగమని మంత్రి సత్యవతి రాథోడ్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో డిఆర్డిఓ గూడూరు రామ్రెడ్డి అధ్యక్షతన జరిగిన మహిళ దినోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయ, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణిలతో కలిసి మంత్రులు మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంటే కాంగ్రెస్, బిజెపి పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తున్నయని ఆరోపించారు.మహిళలంటే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు గౌరవం లేదని ఆరోపించారు.ఆకాశంలో సగంగా ఉన్న మహిళలకు తెలంగాణ ప్రభుత్వం సమాన అవకాశాలు ఇస్తుందన్నారు. సీఎం కెసిఆర్ మహిళల పక్షపాతి అని అన్నారు.అంగన్వాడీ లను టీచర్లుగా గుర్తించింది సీఎం కెసిఆర్ అని అన్నారు.ఆశా వర్కర్లకు మంచి వేతనాలు ఇస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనని కొని ఆడారు.కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లాంటి పథకాలతో ఆడబిడ్డ పెండ్లికి పెద్దన్నగా సీఎం కెసిఆర్ అండగా ఉన్నాడని అన్నారు.బ్యాంక్ లింకేజ్ రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు.సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ తో పోటీగా పాలకుర్తి అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.రెండవ విడత కుట్టు మిషను శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకి కుట్టు మిషన్లను మంత్రులు పంపిణీ చేశారు. మహిళలకు తొమ్మిది కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు బతుకమ్మలు బోనాలతో భారీగా తరలివచ్చారు. ఆటపాటలతో కోలాట బందాలు మంత్రులకు స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ అయాంలో తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆడబిడ్డలను అన్నింట్లో అగ్రగామిగా నిలపాలనే పైకి తపనతో సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మహిళా సంక్షేమానికి ఏ రాష్ట్రం చేయనన్ని అభివృద్ధి సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు. తెలంగాణ ఉత్సవాల్లో భాగంగా జరుపుకుంటున్న మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళాలోకానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్ది ఉత్స వాలలో భాగంగా నేడు మహిళా సంక్షేమం కార్యక్రమాన్ని తొర్రూర్ డివిజన్ రామా ఉపేంద్ర గార్డెన్లో అట్టహాసంగా నిర్వహించారు. బతుకమ్మ బోనాలు కోలాటాలు డప్పు చపుల్ల మధ్య మంత్రి దయాకర్ రావుకు ఆడపడుచులు ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఎస్‌హెచ్‌జి ప్రార్థనగీతం సాంప్రదాయ కూచిపూడి నత్యం, తెలంగాణ సాంస్కృతిక సారథి సంక్షేమ అభివృద్ధి గీతాలు, జానపద నత్యాలతో కన్నుల పండుగగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ పథకాలతో ప్రపంచానికే రోల్డ్ మోడల్‌గా తెలంగాణ పురోగతిని సాధిస్తు అబివృద్ధిలో దూసుకుపోతుందని అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలబెట్టుటకు అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యమ నేతకు ప్రభుత్వానికి మనం రుణపడి ఉండాలన్నారు. మహిళాసంక్షేమ అభివృద్ధికి, ఆర్థికంగా మహిళలు నిలబడేలా వినూత్న కార్యక్రమాలతో మన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన ప్రాధాన్యత కల్పిస్తుందని, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 వేల మందికి ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ అందించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో మహిళా సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించిందని వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో స్వరాష్ట్రంలో స్త్రీ జాతి సగర్వంగా, సంతోషంగా జీవించడం ఒక మహిళగా నాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. అనంతరం పరిపాలనలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళా ప్రజా ప్రతినిధులను, అధికారులను, ఉద్యోగులను మంత్రి ఎంపీ కలెక్టర్లు శాశ్వత శిల్డు, ప్రశంస పత్రం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గత కొద్ది నెలలుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తొర్రూరు పెద్ద వంగర రాయపర్తి మండలాల్లో ఉచిత కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ కె. శశాంక,వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పర్సన్ ఉషా దయాకర్ రావు, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, సిడబ్ల్యుసి చైర్మన్ నాగవాణి, ఎంపిపీలు ఈదురు రాజేశ్వరి, తూర్పాటి చిన్న అంజయ్య, అనిమి రెడ్డి, జడ్పిటిసిలు జ్యోతిర్మయి మంగళపల్లి శ్రీనివాస్, రంగు కుమారు, మున్సిపల్ చైర్మన్ రామ చంద్రయ్య, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఏఎంసీ చైర్మన్ శాంత, జిల్లా స్థాయి అధికారులు సన్యాసయ్య, డిఏఓ చత్రు నాయక్, డిసిఓ కుర్షిద్, డిఈఓ రంగారావు ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజాల కల్పన, ఆర్డీవో రమేష్, తహసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో కుమార్, జిల్లా, మండల స్థాయి అధికారులు, మహిళా సంఘాలు, ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరిజ్ఞాన పెంపుకోసమే క్విజ్ కాంపిటీషన్

నవతెలంగాణ-నెల్లికుదురు

రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటీషన్ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవడం కోసమే రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాంనాయక్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక అతిథి గృహంలో మంగళవారం విలేకరుల సమావేశంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటీషన్ కరపత్రంను ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్చు వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్ ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ ఎస్సీ సెల్ నాయకులు హెచ్చు మల్లేష్ సట్ల యాకయ్య అరుణ్ వెంకట్రాం రెడ్డి లింగ్య నాయక్ యాకూబ్ నాయక్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తోట యశ్వంత్ కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక ప్రాణం పోయిందనిచ ఆ కుటుంబం ఆందోళన పడ్డదని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

మద్దతు ధర పెంపు హర్షణీయం

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రధాని నరేంద్ర మోడీ రైతుల పక్షపాతి అని మరోసారి రుజువైందని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ, కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, తొర్రూరు రూరల్ అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా నాయకులు తలారి సోమయ్య, ఆనంద్, శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్, పప్పుశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నెల్లికుదురు : భవన నిర్మాణ కార్మికుల కోసం ఉచితంగా మండల కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు క్యాంప్ ఇన్చార్జి ఉపేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించే ఉచిత క్యాంపును ప్రారంభించారు. ఈ మండలంలోని లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు వచ్చి ఉచితంగా 50 రకాల పరీక్షలను నిర్వహించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి మండల కేంద్రంలో సిఐటియు మండల మాజీ కార్యదర్శి పెరుమల్ల బాబు సహాయంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు గౌడ్, లెనిన్, వైద్యులు పాల్గొన్నారు.